హైదరాబాద్ వార్త



## సందేశాత్మక చిత్రాలతో అక్కినేని సేవలు చిరస్మరణీయం: జస్టిస్ రాధారాణి

**చిక్కడపల్లి సెప్టెంబర్ 19 (ప్రభాతవార్త):** నాటి సినిమాలలో అక్కినేని వంటి నటులు కథా నాయకులుగా ఉదాత్త పాత్రలలో నటించి సమాజానికి మంచి సందేశం ఇచ్చే చిత్రాలను తెలుగు జాతికి అందించారని రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ జి.రాధారాణి అన్నారు. శుక్రవారం రాత్రి వంశీ ఆర్ట్ థియేటర్స్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో అక్కినేని నాగేశ్వర్ రావు 101వ జయంతి సందర్భంగా వంశీ ఏఎన్ఆర్ గ్లోబల్ ఫిలిం జర్నలిస్ట్ అవార్డ్స్ ప్రదానోత్సవ సభలో ఆయన మాట్లాడారు. చిక్కడపల్లి త్యాగరాయ గానసభలో నిర్వాహక సంస్థ అధినేత, కళాబ్రహ్మ డాక్టర్ వంశీ రామరాజు నిర్వహణలో ఈ కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా జస్టిస్ జి.రాధారాణి, ప్రముఖ సినీ దర్శకులు రేలంగి నరసింహా రావులు సీనియర్ పాత్రికేయులు డాక్టర్ పాలకోడేటి సత్యనారాయణ రావు, యు.వినాయక రావు, ప్రభులకు అందించి ప్రసంగించారు.



పాత్రికేయులకు పురస్కారాలను ప్రదానం చేస్తున్న జస్టిస్ రాధారాణి






ట్రాఫిక్ సమ్మిట్‌లో పాల్గొన్న సినీ హీరో కిరణ్ అబ్బవరం

# జీవితం అమూల్యం

**సరదాకుపోయి ప్రాణాలు కోల్పోవద్దు**

**నా సోదరుడిని రోడ్డు ప్రమాదంలో పోగొట్టుకున్నా**

**ఈ విషాదం ఎవరికీ రావద్దు**

**ట్రాఫిక్ నిబంధనలు పాటించటం క్షేమదాయకం**

**సినీ హీరో కిరణ్ అబ్బవరం**

**బేగంపేట సెప్టెంబరు 19, ప్రభాతవార్త :** ఒకరి సరదా కోసం ఎంజాయ్‌మెంట్ కోసం మరొకరి ప్రాణాలు బలితీసుకోవద్దని చలన చిత్ర నటుడు, హీరో కిరణ్ అబ్బవరం అన్నారు. నెక్లెస్ రోడ్డు జలవిహార్‌లో ట్రాఫిక్ సమ్మిట్ 2025 రెండవ రోజు ముగింపు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమాన్ని మొదటి రోజు గురువారం గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రారంభించారు. శుక్రవారం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సినీ హీరో కిరణ్ అబ్బవరం హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో నగర పోలీసు కమిషనర్ సీ.వీ.ఆనంద్, హెచ్‌సీఎస్‌సీ సెక్రటరీ జనరల్ సి.శేఖరరెడ్డి, అడిషినల్ సీపీ విక్రమాన్ సింగ్ మాన్, హెచ్‌సీఎస్‌సీ ట్రాఫిక్‌ఫోరం జాయింట్ సెక్రటరీ వి.రాజశేఖరరెడ్డి, తెలుగు సినీ హీరో సాయి ధరమ్ తేజ, ట్రాఫిక్ జాయింట్ సీపీ డి.జోయల్ డేవిస్ ఇతర శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. టీసీఎస్ అధిపతి నాగ్, టౌన్ ప్లానర్ మహీప్ సింగ్ థాపర్, ఐఎఎస్ డా.జనార్ధన్‌రెడ్డి, ముట్కీ అద్వానీ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి కిరణ్ అబ్బవరం మాట్లాడుతూ తన సోదరుడు రోడ్డు (యాక్సిడెంట్) ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయాడన్నారు. అప్పటి వరకు తనకు ట్రాఫిక్ పై ఎలాంటి సీరియస్ లేదని, ఆ తరువాత తాను చాలా మారానని కిరణ్ అన్నారు. ప్రతి ఒక్కరూ ఇంటికి క్షేమంగా వెళ్లాలని, కుటుంబాలను దృష్టిలో ఉంచుకొని ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ క్షేమంగా ఇల్లు చేరాలన్నారు. యువత ఎక్కువగా ట్రాఫిక్ నిబంధనలు పాటించక పోవడంతో పాటు నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేస్తూ ప్రాణాలు కోల్పోతున్నారని, కొన్ని సమయాల్లో ఎదురు ఉన్న వాహనాలను ఢీకొనడం వల్ల ఆ వాహనాల్లో ఉన్న వారిని ప్రమాదాలకు గురిచేయడం ఎంతో బాధిస్తుందన్నారు.

**తాన్లా పల్స్ యాప్ అందుబాటులోకి తెచ్చాం: సిపి**

నగర పోలీసు కమిషనర్ సీ.వీ.ఆనంద్ మాట్లాడుతూ నగరంలో రోజు రోజుకు కొత్త వాహనాలు రోడ్లపైకి వస్తుండటంతో ట్రాఫిక్ పెరుగుతుందన్నారు. ఆధునిక సిగ్నల్ వ్యవస్థలు, వీఐపీ కాన్వాయ్ నిర్వహణ, డ్రోన్, హైరైజ్ కెమెరా మానిటరింగ్, గూగుల్‌తో కల్సి ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ (ఏ1)వంటి అధునాతన సాంకేతిక పద్దతులపై నిపుణుల సల హాలు, సూచనలు తీసుకున్నామని చెప్పారు. హైదరాబాద్ సిటీ సెక్యూరిటీ కౌన్సిల్ సమాజం, శాసనసభ సభ్యులు, పరిశ్రమల మధ్య వారధిగా పనిచేస్తూ ప్రజా భద్రత మరియూ ట్రాఫిక్ నిర్వహణకు వినూత్నమైన పరిష్కారాలను రూపొందించడమే లక్ష్యంగా కృషి చేస్తుందని ఆయన తెలిపారు. ఇక నుంచి హైదరాబాద్ సిటీ పోలీసు కమీషనరేట్ పరిధిలో తాన్లా పల్స్ యాప్ అందుబాటులో ఉంటుందని తెలిపారు. ట్రాఫిక్ సమ్మిట్ 2025లో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ ఈ సందర్భంగా సీపీ కృతజ్ఞతలు తెలియజేసారు.

## పురివిప్పిన పాత కక్షలు

**దూలపల్లి గంగస్థాన్‌లో దారుణ హత్య**

**పేట్ బషీరాబాద్, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త :** పాత కక్షలు నేపథ్యంలో వ్యక్తిని రాడ్‌తో తలపై బాధడంతో అక్కడికక్కడే మృతి చెందగా... మరో వ్యక్తి ఆసుపత్రిలో చావు బతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్న సంఘటన పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో మిగతా 2లో

# కనువిందు



**ప్రకృతి ప్రేమికుల పరవశం**

**ఆకట్టుకున్న గ్రాండ్ నర్సరీ మేళా**

**వివిధ రాష్ట్రాల నుంచి అరుదైన మొక్కల ప్రదర్శన**

**వివిధ ఉత్పత్తులతో 150కి పైగా స్టాళ్లు**

**ప్రత్యేక ఆకర్షణగా ఎగ్జాటిక్ ప్లాంట్స్ స్టాల్**

**హైదరాబాద్, సెప్టెంబరు 19 ప్రభాతవార్త:** సాగర తీరంలో అద్భుత ప్రదర్శన.. నెక్లెస్ రోడ్‌లోని పీపుల్స్ ప్లాజాలో 18వ గ్రాండ్ నర్సరీ మేళా సందర్శకులను ఆకర్షిస్తోంది. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి తీసుకొచ్చిన అరుదైన మొక్కలు, సేంద్రీయ ఎరువులు, విత్తనాలు, ఔషధ మొక్కలు, అలంకార మొక్కలు, విదేశీ పండ్ల రకాలు, పూల మొక్కలు సహా 150కి పైగా స్టాల్స్‌లో వివిధ ఉత్పత్తులు ప్రదర్శనకు ఉంచారు. హుసేన్‌సాగర్ తీరంలో ఈ అద్భుతమైన పచ్చదన ప్రదర్శన సందడిగా సాగుతోంది. ఇండోర్, అవుట్‌డోర్ మొక్కలు, బోన్సాయ్, క్రీపర్స్, వాటర్ లిల్లీస్, ఎగ్జాటిక్ ప్లాంట్స్, కోకో పీట్, గార్డెన్ పరికరాలు, పూల కుండీలు, స్టాండ్లు సందర్శకులను ఆకట్టుకుంటున్నాయి. ఆధునిక సాంకేతికతలైన వర్టికల్ గార్డెనింగ్, టెర్రస్ గార్డెనింగ్‌పై పరికరాలు అందుబాటులో ఉన్నాయి. ఏపీ, కోల్‌కతా, ఢిల్లీ, హర్యానా, ముంబై, బెంగళూరు, పుణె, షిర్డీ, కడియం, చెన్నై, వెస్ట్ బెంగాల్ వంటి ప్రాంతాల నుంచి వచ్చిన పూల మొక్కలు కొలువుదీరాయి. వెస్ట్ బెంగాల్‌లోని కాలీపంగ్ నుంచి తీసుకొచ్చిన ఎగ్జాటిక్ ప్లాంట్స్ స్టాల్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. విలువైన మొక్కలు, అందుబాటు ధరలు ఈ ప్రదర్శనలో రూ.30 నుంచి రూ.3 లక్షల వరకు విలువైన మొక్కలు అందుబాటులో ఉన్నాయి. కాంక్రీట్ జంగిల్‌గా మారిన నగరాల్లో టెర్రస్ గార్డెనింగ్‌లో పెంచడానికి అనువైన అరుదైన రుద్రాక్ష, మందారం, బే లీఫ్, ఔషధ మొక్కలు, హైబ్రిడ్ రకాలు, విదేశీ పండ్ల మొక్కలు సహా వివిధ రకాల అలంకార మొక్కలు, పండ్ల, పూల మొక్కలు ఈ మేళాలో సందర్శకులను ఆకర్షిస్తున్నాయి. నగరవాసులు, గృహిణులు, యువత ఈ మేళాను సందర్శించి, సిటీ గార్డెనింగ్ , సేంద్రీయ వ్యవసాయంపై అవగాహన పెంచుకునేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. పచ్చదనం, సేంద్రీయ జీవనం పట్ల ఆసక్తి: వాతావరణ మార్పుల నేపథ్యంలో పర్యావరణ సంరక్షణ, పచ్చదనం పెంపొందించేందుకు ప్రజల్లో అవగాహన పెరుగుతోంది. రసాయన ఎరువులకు ప్రత్యామ్నాయంగా సహజ, సేంద్రీయ ఎరువుల వాడకం ద్వారా ఉత్పత్తి చేసిన పంటలు, ఆహారంపై ఆసక్తి పెరుగుతోంది. ఈ క్రమంలో ఈ మేళాలో వేపపిండి, కానుగ పిండి, ఆముదం, ఆవాల పొడి, సీతాఫలం విత్తనాల పొడి వంటి సేంద్రీయ ఎరువులు, సేంద్రీయ పురుగుమందులు నర్సరీ మేళాలో అందుబాటులో ఉన్నాయి.





పీపుల్స్ ప్లాజాలో ఆకట్టుకుంటున్న నర్సరీ మేళా, చిత్రంలో హార్టీకల్చర్ ఉత్పత్తుల ప్రదర్శన దృశ్యాలు

# సాంప్రదాయ చిరు ధాన్యాలకు ప్రోత్సాహం

**మిల్లెట్ ఫెస్టివల్‌లో మంత్రి సీతక్క**

**అల్వాల్, సెప్టెంబరు 19 ప్రభాతవార్త:** భారతీయ సాంప్రదాయాలులో ఉన్న పౌష్టికత్వంతో కూడిన చిరు ధాన్యాలకు మరింత ప్రోత్సాహం అవసరమని రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా,శిశు సంక్షేమ శాఖా మంత్రి సీతక్క పేర్కొన్నారు. అల్వాల్ లయోలా అకాడమీలో శనివారం రెండు రోజులు పాటు జరగనున్న మిల్లెట్ ఫెస్టివల్ ఫర్ ఉమెన్ ఎమ్‌పవర్‌మెంట్ (చిరు ధాన్యాలు)ఫెస్టివెల్‌ను మంత్రితో పాటుగా మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిలు సంయుక్తంగా ప్రారంభించారు. ప్రకృతి ప్రసాదించే చిరు ధాన్యాలు ద్వారా ఆరోగ్య పరమైన అనేక విశిష్టతలు ఉన్నాయని మంత్రి పేర్కొన్నారు. శతాబ్ధాలు కాలం క్రితమే చిరు ధాన్యాలు సేవనం అనేది ప్రారంభమైందన్నారు.

పాశ్చ్యాత పోకడలు కారణంగా దేశంలో ఆనాటి ఆహార అలవాట్లు కనుమరుగయ్యే పరిస్థితికి వచ్చిందన్నారు. చిరు ధాన్యాలను ఆహారంగా నిరంతరం తీసుకునే వారు కరోనా కాలంలో ఎటువంటి రోగాలు బారిన పడని విషయాన్ని గుర్తుంచుకోవాలని తెలిపారు. నేటి తరం యువత చిరు ధాన్యాలు యొక్క విశిష్టతను తెలుసుకుని ఆహార అలవాట్లును మార్చుకోవాలని సీతక్క కోరారు. ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ చిరు ధాన్యాలు పౌష్టికతకు సంబంధించి అవగాహన పెంచడం అత్యవసరమని పేర్కొన్నారు. ఆరోగ్యకరమైన ఆహారం ద్వారా మహిళల ఆర్ధిక, సామాజిక సాధికారత మెరుగు అవుతుందని తెలిపారు. ఐకార్ ఐఐఎంఆర్ సీఇఓ మరియు డైరెక్టర్ జాన్సన్ స్లాండ్లీ మరో విశిష్ట అతిధిగా విచ్చేశారు. మెల్లెట్ స్టాల్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో లయోలా కళాశాల కారస్పాండెంట్ ఫ్రాన్సిస్ జేవియర్, వైస్ చైర్మన్ ఫాదర్ అమర్ రావు, ప్రిన్సిపల్ ఫాదర్ ఎన్.బి.బాబు నిర్వాహకులు డాక్టర్ భవాని ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



మిల్లెట్ ఫెస్టివల్‌ను ప్రారంభిస్తున్న మంత్రి సీతక్క

## చిన్న గొడవకే భర్తపై కత్తితో దాడిచేసి హత్య

**నార్సింగి, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త :** చిన్నపాటి గొడవకే అహం దెబ్బతిన్న భార్య కూరగాయల కత్తితో విచక్షణారహితంగా భర్తను పొడిచి హత్య చేసింది. ఈ దుర్ఘటన నార్సింగి పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం... అస్సాంకు చెందిన కృష్ణజ్యోతి బోరా, బరకా బోరా దంపతులు. జీవనోపాధి కోసం కోకాపేట్‌లో ఉంటూ భవన నిర్మాణ కార్మికులుగా పని చేస్తున్నారు. ఇటీవల ఇద్దరి మధ్య చిన్న చిన్న గొడవలు తలెత్తాయి. ఈ క్రమంలో భార్య కూరగాయలు కోసే కత్తిని తీసుకొని భర్తను విచక్షణారహితంగా పొడిచింది. అంబు లెన్స్‌లో కొండాపూర్‌లోని ప్రభుత్వ ఆసు పత్రికి తీసుకెళ్లారు. అక్కడ వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందాడని స్పష్టం చేశారు. నార్సింగి పోలీసులు బరకా బోరాను అరెస్టు చేసి, కేసును దర్యాప్తు చేస్తున్నారు.

## శ్రీరాంనగర్ ముంపు సమస్యకు చెక్

**హుస్సేన్‌సాగర్ నాలాను కలుపుతూ కాలువ నిర్మాణం**

**హైడ్రా కమిషనర్ రంగనాథ్**

**చిక్కడపల్లి, సెప్టెంబరు 19 ప్రభాతవార్త:** నగరంలో నీట మునిగిన లోతట్టు ప్రాంతాలను హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ శుక్రవారం కూడా క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. బాగ్‌లింగంపల్లిలోని శ్రీరాంనగర్ కాలనీతో పాటు.. దోమలగూడలోని గగన్‌మహల్, అశోక్‌నగర్ ప్రాంతాల్లో పర్యటించారు. వారం రోజులుగా భారీ వర్షాలు కురుస్తుండడంతో తమ ప్రాంతాలు నీట మునుగుతున్నాయని స్థానికులు కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. వర్షం పడితే వణికిపోవాల్సి వస్తోందని... బాగ్‌లింగంపల్లిలోని శ్రీరాంనగర్ కాలనీ వాసులు హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ ముందు వాపోయారు. లోతట్టు ప్రాంతంలో ఉన్న తమ కాలనీలో పెద్దమొత్తంలో వరద నీరు వచ్చి చేరుతోందని అన్నారు. గతంలో ఇక్కడ ఉన్న ఖాళీస్థలంలోంచి హుస్సేన్‌సాగర్ నాలాలోకి వరద నీరు చేరేదని.. అక్కడ పైపులైను దెబ్బతినడంతో సమస్య తలెత్తుతోందని చెప్పారు. 450 ఇళ్లు వరద నీటిలో మునుగుతున్నాయని స్థానికులు వాపోయారు. గురువారం, శుక్రవారం వరుసగా హైడ్రా కమిషనర్ వచ్చి సమస్య తీవ్రతను పరిశీలించడం, పరిష్కారానికి చర్యలు తీసుకోవడం పట్ల స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు. ఖాళీ మిగతా 2లో



ఎమ్మెల్యే ముఠాగోపాల్‌తో కలిసి శ్రీరామ్‌నగర్‌లో పర్యటిస్తున్న హైడ్రా కమిషనర్ ఎవి.రంగనాథ్



బతుకమ్మకుంట ప్రారంభోత్సవానికి రావాలని కరపత్రాలతో ప్రచారం నిర్వహిస్తున్న మాజీ ఎంపి వి.హనుమంతరావు

**బతుకమ్మ ఆటకు**

# రండమ్మా!

**సంబురాలకు బతుకమ్మకుంట ముస్తాబు**

**26న బతుకమ్మకుంటను ప్రారంభించనున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి**

**మహిళలు భారీగా తరలి రావాలని విహెచ్ పిలుపు**

**హైదరాబాద్, సెప్టెంబరు 19 ప్రభాతవార్త:** బతుకమ్మకుంట ప్రారంభోత్సవానికి సిద్ధమైంది. ఈనెల 26న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బతుకమ్మకుంటను ప్రారంభించనున్నారు. ఈ మేరకు శుక్రవారం బాగ్‌అంబర్‌పేటలో పిసిసి మాజీ అధ్యక్షుడు,మాజీ ఎంపి వి.హనుమంతరావు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు,మహిళలతో కలిసి ఇంటింటికి వెళ్లి ప్రారంభోత్సవ ఆహ్వాన కరపత్రాలను పంపిణి చేశారు. బతుకమ్మకుంటకు పూర్వవైభవం వచ్చిన తరుణంలో రాజకీయాలకు అతీతంగా అంబర్‌పేటలో ప్రతి ఇంటి నుంచి ఆడపడుచులు బతుకమ్మలతో ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరై బతుకమ్మ ఆటపాటల్లో పాల్గొనాలని వి.హనుమంతరావు పిలుపు నిచ్చారు.గత 35 ఏళ్లుగా బిఆర్ఎస్ నాయకుల కబ్జాలో ఉన్న బతుకమ్మకుంటను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, హైడ్రా కమిషనర్ రంగనాథ్ సహకారంతో తిరిగి దక్కించుకున్నామని. బతుకమ్మకుంటలో బతుకమ్మ ఆడే విధంగా ఏర్పాట్లు అన్ని చేస్తున్నామని. ఈనెల 26వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభోత్సవం చేస్తారని తెలిపారు.ఖైరతాబాద్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శంభుల ఉషశ్రీ శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆర్.లక్ష్మణ్‌యాదవ్,మాజీ కార్పొరేటర్లు పుల్లా నారాయణస్వామి, పులి జగన్, పీసీసీ కార్యదర్శి శంభుల శ్రీకాంత్ గౌడ్, ఖైరతాబాద్ జిల్లా అధ్యక్షురాలు శంబుల ఉషశ్రీ శ్రీకాంత్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం లక్ష్మణగౌడ్, రామ్మోహన్‌రావ, పంజాల వెంకటేష్ గౌడ్, బ్లాక్ అధ్యక్షులు కుంకుమ రాజేశ్వరరావు డివిజన్ అధ్యక్షులు గడ్డం శ్రీధర్‌గౌడ్, కోటం అనిల్ రావుల సుధాకర్, ఈ ప్రభాకర్, సి.సుధాకర్, మహేష్ కుమార్ గౌడ్, తొలుపునూరి కృష్ణాగౌడ్, సందప్ గౌడ్, ప్రకాష్, కొట్ల కిరణ్, శ్రీనివా స్‌రెడ్డి, బానుయాదవ్, మహిళా సీనియర్ నాయకులు సునీతరెడ్డి, లావణ్య, పద్మ, శాంతమ్మ, ఫాతమ, కవిత తదితరులు పాల్గొన్నారు.

**బతుకమ్మకుంటకు విహెచ్ పేరు పెట్టాలి: శంభుల ఉషశ్రీ శ్రీకాంత్‌గౌడ్**

బతుకమ్మకుంటకు వి.హనుమంతరావు పేరు పెట్టాలని ఖైరతాబాద్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శంభుల ఉషశ్రీ శ్రీకాంత్ గౌడ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని బతుకమ్మలు ఆడాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా ఖైరతాబాద్ జిల్లా మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు శంభుల ఉష శ్రీ శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ గత 35 సంవత్సరాలుగా మాజీ ఎంపి వి.హనుమంతరావు పోరాటం ఫలితంగా బతుకమ్మకుంట దక్కిందన్నారు.రేవంత్ రెడ్డి, హైడ్రా కమిషనర్ రంగనాథ్ గారు, రోహిన్ రెడ్డిల సహకారంతో తిరిగి బతుకమ్మ కుంటను సొంతం చేసుకున్నామని సంతోషం వ్యక్తం చేశారు. మహిళలంతా 26వ తేదీన జరగబోయే బతుకమ్మ కుంట ప్రారంభోత్సవానికి పార్టీలకతీతంగా మహిళలు అందరూ అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా ఆమె కోరారు.

## అధైర్యపడకండి.. మేమున్నాం

**ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉంటుంది**

**వరద కట్టడికి శాశ్వత చర్యలు తీసుకుంటున్నాం**

**భాదితులకు మంత్రి వివేక్ భరోసా**

**హైదరాబాద్, సెప్టెంబరు 19, ప్రభాతవార్త:** షేక్‌పేట్ డివిజన్ లోని లోతట్టు ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలకు వరద ముంపు బాధల నుంచి శాశ్వత విముక్తి కల్పిస్తామని రాష్ట్ర కార్మిక, ఉపాది, భూగర్భ గనుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి, మేయర్ గద్వాల్ విజయలక్ష్మి తెలిపారు. శుక్రవారం సాయంత్రం షేక్‌పేట్ డివిజన్ విరాట్ నగర్, మినిబృందావనం, హకీమ్ కాలనీలలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ముంపుకు గురైన ప్రభావిత ప్రాంతాలను క్షేత్ర స్థాయిలో పరిశీలించి బాధిత ప్రజలతో మాట్లాడారు. త్వరలోనే శాశ్వత పరిష్కారం చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజలు ధైర్యంగా ఉండాలని ముంపు బాధిత ప్రజలకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందన్నారు. శాశ్వత పరిష్కారం కోసం త్వరగా ప్రణాళికలు సిద్ధం చేయాలని మంత్రి, మేయర్ అధికారులకి ఆదేశించారు.



షేక్‌పేట్ డివిజన్‌లో వరద పరిస్థితిని సమీక్షిస్తున్న మంత్రి వివేక్, మేయర్ విజయలక్ష్మి

## రక్తదానం చేసేందుకు దాతలు ముందుకు రావాలి


రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎన్.గౌతంరావు

**హైదరాబాద్, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త:** రక్తదానం చేసేందుకు దాతలు ముందుకురావాలని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎన్.గౌతంరావు పిలుపునిచ్చారు. ప్రధాని మోదీ జన్మదినం నుంచి అక్టోబర్ 2 వరకు భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవాకార్యక్రమాలలో భాగంగా శుక్రవారం బీజేపీ నగర కార్యాలయం లో కార్యాలయంలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గౌతంరావు రక్తదానం చేసిన దాతలను అభినందించారు. హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు లంకల దీపక్‌రెడ్డి మాట్లాడుతూ 15రోజుల పాటు హైదరాబాద్ సెంట్రల్ జిల్లాలో జరిగే అన్ని రకాల సేవా కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ప్రేమ్‌సింగ్‌రాథోడ్, కార్పొరేటర్ ఉమారమేష్‌యాదవ్, నేతలు అజయ్ కుమార్, సూర్యప్రకాష్‌సింగ్, ప్రవీణ్‌కుమార్, ఎక్కల కన్నా, వెంకటస్వామి, పంధిర్లప్రసాద్, వనం రమేష్, రమేష్‌యాదవ్, రవీందర్, సునీల్, వెంకీ పాల్గొన్నారు.

## దసరా నవరాత్రి ఉత్సవాలకు మంత్రి పొన్నంకు ఆహ్వానం


అమ్మవారి తీర్థప్రసాదాలను అందజేసి ఆహ్వానాన్ని అందించిన దృశ్యం

సంజీవరెడ్డి నగర్,సెప్టెంబర్ 19 ప్రభాతవార్త: బల్కంపేట శ్రీరేణుక ఎల్లమ్మ పోచమ్మ దేవాలయంలో దసరా నవరాత్రి ఉత్సవాలకు రావాల్సిందిగా రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ దంపతులను ఆహ్వానించిన ఆలయ ఈఓ శేఖర్, ఆలయ చైర్మన్ సాయిబాబా గౌడ్, సూపరిండెంట్ హైమావతి, ఆలయ ప్రధాన అర్చకులు అనిల్ కుమార్, పాలక మండలి సభ్యులు ఆహ్వానాన్ని అందించి నవరాత్రి ఉత్సవాలకు రావాల్సిందిగా కోరారు.

## కౌకూర్ దర్గాలో ఘనంగా సందల్ ఇ ముబారక్


దర్గాను సందర్శించిన మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్

**అల్వాల్, సెప్టెంబరు 19 ప్రభాతవార్త:** కౌకూర్ మస్తాన్ బాబా దర్గాలో సందల్ ఇ ముబారక్ శుక్రవారం ఘనంగా జరిగింది. మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావులు దర్గాలో చాదర్ కప్పి మస్తాన్ బాబా ఆశీస్సులు తీసుకున్నారు. సందల్ ముబారక్‌ను పురస్కరించుకుని కులాలు మతాలకు అతీతరంగా స్థానిక ప్రజలు దర్గాను సందర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నేతలు తుడిమెళ్ళ మల్లిఖార్జున్ ఇతరులు పాల్గొన్నారు.

## తెలంగాణలోని జానపద కళలన్నింటినీ ప్రోత్సహించాలి

**సాంస్కృతికశాఖ డైరెక్టర్‌కు జానపద కళాకారుల ఐక్య వేదిక వినతి**


నర్సింహారెడ్డిని సన్మానిస్తున్న శ్రావణ్‌కుమార్, హిమగిరి, పుల్లారావు, అంబేద్కర్, శ్రీను తదితరులు

**హైదరాబాద్, సెప్టెంబరు 19,ప్రభాతవార్త:** రాష్ట్రంలోని తెలంగాణ జానపద కలలన్నింటిని ప్రోత్సహించాలని తెలంగాణ జానపద కళాకారుల ఐక్యవేదిక తెలంగాణ సాంస్కృతిక శాఖ డైరెక్టర్ ఏనుగు నర్సింహ్మారెడ్డిని కోరింది. ఈమేరకు గురువారం రాష్ట్ర అధ్యక్షులు మహంకాళి శ్రావణ్‌కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ గద్దం హిమగిరి ఆధ్వర్యంలోని ప్రతినిధి బృందం ఇటీవల డైరెక్టర్‌గా నియమితులైన నర్సింహరెడ్డిని మర్యాదపూర్వంగా కలిసి పలు అంశాలతో కూడిన వినతిపత్రాన్ని అందజేసింది.ఈసందర్భంగా ఐక్య వేదిన నాయకులు మాట్లాడుతూ తమ కళాకారుల బాధలు విని పాత డైరెక్టర్‌ను మార్చి కొత్త డైరెక్టర్ ను నియమించినందుకు తెలంగాణ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలోని చిందు యక్షగాన, గుస్సాడీ, డప్పు కళాకారులు జాతీయస్థాయిలో గుర్తింపు పొందినా తెలంగాణ రాష్ట్ర బాషా సాంస్కృతిశాఖ శాఖ చిన్నచూపుకు గురైంద న్నారు. కళాకారుల బడ్జెట్‌ను సినిమారంగం వాళ్లకు కేటాయిస్తూ అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారన్నారు.కావున ఇప్పుడు అలాంటి పరిస్థితి రాకుండా తెలంగాణలోని జానపద కళాకారులందరికీ న్యాయం జరిగేలా చూడాలని నర్సింహ్మారెడ్డిని కోరారు. డైరెక్టర్‌ను కలిసిన వారిలో సహాయకార్యదర్శి ఆరేగంటి పుల్లారావు, కోశాధికారి తాండ్ర అంబేద్కర్, కార్యదర్శి అందుగుల శ్రీను, శంకర్ పాల్గొన్నారు.

## మెహదీపట్నం నడిబొడ్డున చైన్ స్నాచింగ్

**- వెంటాడి పట్టుకున్న కానిస్టేబుల్స్**


వివరాలు వెల్లడిస్తున్న ఆసిఫ్ నగర్ ఏసిపి కిషన్ కుమార్

**మెహిదీపట్నం, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త :** మెహదీపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం ఉదయం చైన్ స్నాచింగ్ కలకలం రేపింది. ఉదయం 7 గంటల సమయంలో కోకాపేట్ నుండి మెహదీపట్నం వచ్చిన యువతి మోనిక రోడ్డు క్రాస్ చేస్తుండగా, నిందితుడు షేక్ అలీమ్ ఆమె గొలుసును లాగేశాడు. ఆ సమయంలో అక్కడే విధుల్లో ఉన్న కానిస్టేబుల్స్ విక్రం, సిద్ధార్థ మోనిక కేకలు విని అప్రమత్తమయ్యారు. నిందితుడిని నడిరోడ్డుపై వెంబడించి పట్టుకుని, అతని వద్ద ఉన్న 15 గ్రాముల బంగారు గొలుసును స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై ఆసిఫ్‌నగర్ ఏసీపీ కిషన్‌కుమార్ వివరాలు వెల్లడించారు. విచారణలో నిందితుడు షేక్ అలీమ్ చైన్ స్నాచింగ్ పద్ధతులు, దొంగతనం తర్వాత ఎలా తప్పించుకోవాలో యూట్యూబ్ వీడియోలు చూసి నేర్చుకున్నట్టు ఒప్పుకున్నాడు. సమయస్ఫూర్తిగా స్పందించిన విక్రం, సిద్ధార్థ ధైర్యసాహసాలను బాధితురాలు మోనిక ప్రశంసించింది. వారి పనితీరును అభినందించిన ఏసీపీ, వారిద్దరికీ రివార్డు అందజేస్తామని హామీ ఇచ్చారు.

# వృద్ధుడి హత్య కేసులో నిందితురాలి అరెస్టు


వివరాలు వెల్లడిస్తున్న సైదాబాద్ ఇన్‌స్పెక్టర్ చంద్రమోహన్

**సైదాబాద్, సెప్టెంబరు 19 ప్రభాతవార్త:** సైదాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన వృద్ధుడి హత్య కేసులో నిందితురాలిని పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. దీనికి సంబంధించిన వివరాలను ఇన్‌స్పెక్టర్ బి.చంద్ర మోహన్ వెల్లడించారు. సైదాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని విష్ణునగర్‌లో కాట్రోత్ శివయ్య(70) భార్య, కూతురుతో కలసి ఉంటున్నాడు. ఈ నెల 14వ తేది అర్థరాత్రి సమయంలో శివయ్య హత్యకు గురికావడంతో శివయ్య కూతురు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదుచేసుకుని దర్యాప్తును మొదలుపెట్టారు. స్థానికంగానే ఉన్న తమ స్వంత స్థలంలో శివయ్య కొత్తగా ఇల్లు నిర్మాణం చేపడుతుండడంతో సమీపంలోనే మరో ఇంటిని అద్దెకు తీసుకుని వీరు ఉంటున్నారు. తమ ఇంటి పక్కనే ఉండే నేనావత్ మంగ(48)తో సన్నిహితంగా ఉండే వెంకటేష్ కొత్త ఇంటి నిర్మాణ పనులు చేపట్టడానికి రూ.10లక్షలకు ఒప్పందం కుదుర్చుకున్నాడు. ఒప్పందంలో భాగంగా శివయ్య ఇప్పటికే వెంకటేష్‌కు రూ.8.25లక్షలను చెల్లించాడు. అయితే తాము డబ్బులు ఇచ్చినప్పటికి ఇంటి నిర్మాణ పనులు పూర్తి చేయడం లేదని శివయ్య కుటుంబ సభ్యులు తరచుగా మంగతో గొడవపడేవారు. దీనికి తోడుగా మంగ ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటుంది. ఈ నెల 14వ తేదీన మంగ వంట చేస్తుండగా శివయ్య ఇంట్లోకి పొగ రావడంతో శివయ్య భార్య మరోసారి మంగతో గొడవ పడింది. దీంతో శివయ్యను అంతమొందించాలని మంగ నిర్ణయించుకుంది. అదే రోజు అర్ధరాత్రి 12.30 గంటల ప్రాంతంలో కొత్త ఇంటి వద్ద మద్యం మత్తులో నిద్రిస్తున్న శివయ్య మొహంపై దిండుతో అదిమిపెట్టి చంపడానికి ప్రయత్నించింది. అయితే శివయ్య మృతి చెందక పోవడంతో అక్కడే ఉన్న ప్లాస్టిక్ వైరును అతని మెడకు బిగించి హత్య చేసింది. తనపై అనుమానం రాకుండా చేయడానికి దొంగలు ఎవరో చంపారని అనుకోవడం కోసం శివయ్య ఒంటిపై ఉన్న రెండు వెండి కడియాలు, వెండి మొలతాడును తనతో పాటు తీసుకువెళ్లింది. శివయ్య కూతురు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని అయిదు బృందాలు ఏర్పాటు చేసి హత్య కేసును చేధించడం జరిగిందని ఇన్‌స్పెక్టర్ చంద్రమోహన్ తెలిపారు. నిందితురాలి ఇంట్లో శివయ్యకు చెందిన వెండి కడియాలు, మొలతాడు స్వాధీనం చేసుకోవడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. డిసిపి చైతన్య కుమార్, అడిషనల్ డిసిపి కె.శ్రీకాంత్, ఎసిపి వెంకట్‌రెడ్డిల పర్యవేక్షణలో కేసు దర్యాప్తును కొనసాగించి నిందితురాలిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఇన్‌స్పెక్టర్ చంద్రమోహన్ తెలిపారు.

## పాతబస్తీలో ఎస్ఎన్‌డిపి అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి


పాతబస్తీలో అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న చార్మినార్ జోన్ జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి

**చార్మినార్,సెప్టెంబరు 19 ప్రభాతవార్త :** పాతబస్తీలోని పలు ప్రాంతాలలో కొనసాగుతున్న ఎస్ఎన్‌డిపి అభివృద్ధి నిర్మాణ పనులను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని జిహెచ్ఎంసి చార్మినార్ జోన్ జోనల్ కమిషనరల్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి అధికారులను ఆదేశించారు.జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి శుక్రవారం ప్రాజెక్టు ఇంజనీరు, టౌన్ ప్లానింగ్ విభాగాల అధికారులతో కలిసి యాకుత్‌పుర,యశ్రప్ నగర్,అండన్ బ్రిడ్జి,మౌలాకా చిల్లా,రంగేలి కిడికి,ఆమన్ నగర్ ఏ,మాతాకి కిడికి,డబీర్‌పుర నాలా తదితర ప్రాంతాలలో పర్యటించారు.స్థానికంగా కొనసాగుతున్న ఎస్ఎన్‌డిపి నాలా విస్తరణ అభివృద్ధి పనుల పురోగతిపై సంబంధిత ప్రాజెక్టు,ఇంజనీరింగ్ విభాగాల అధికారులతో ఆరా తీశారు.ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ లోతట్టు ప్రాంతాలు, ప్రధాన రహదారులలో వరద నీటి సమస్యలు తలెత్తకుండ అధికారులు అవసరమైన ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఫత్తర్‌గట్టి డివిజన్ పరిధిలోని రంగేలి కిడికి,మౌలాకా చిల్లా ప్రాంతాలలోని సమస్యలను కార్పొరేటర్ సోహెల్ ఖాద్రి జోనల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డికి వివరించారు.ఈ కార్యక్రమంలో చార్మినార్ జోన్ ఇంజనీరింగ్ విభాగం ఎఈ మహేశ్వర్ రెడ్డి,ప్రాజెక్టు విభాగం ఎస్ఈ శ్రీనివాస్,చార్మినార్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సరిత,సంతోష్‌నగర్ ఈఈలు దేవేందర్,కిశోర్‌తో పాటు డిఈలు,ఏఈలు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఎస్సీఎస్టీబిసీలకు రాజ్యాధికారమే "మహాజన సేన "లక్ష్యం


పార్టీ జెండా ఆవిష్కరిస్తున్న ప్రదీప్‌గౌడ్, రాజు మొగిలి, మంగమ్మ, పణ్ణుకరావు, తదితరులు

**హైదరాబాద్, సెప్టెంబరు 19, ప్రభాతవార్త:** ఎస్సి,ఎస్టీ, బిసి, మైనార్టీలందరితో రాజ్యాధికారం తేవటమే మహాజన సేన పార్టీ లక్ష్యమని పార్టీ అధ్యక్షు లు తీగల ప్రదీప్ గౌడ్ అన్నారు. ఈమేరకు శుక్రవారం హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్ క్లబ్ వేదికగా మహాజన సేన పార్టీని ప్రదీప్ గౌడ్ ఆధ్వర్యంలో ఆవిర్భ వించింది. ఈ సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరిం చారు. అనంతరం బిసి ఐక్య సంఘర్షణ సమితి జాతీయ ప్రధాన కార్యదర్శి ఏడునూరి రాజు మొగిలి అధ్యక్షతన జరిగిన మీడియా సమావేశంలో ప్రదీప్ గౌడ్ మాట్లాడుతూ ఎస్సి,ఎస్టి, బిసిలకు రాజ్యాధికారం అందని ద్రాక్షలాగా మారిందని పేర్కొన్నారు.10శాతం ఉన్నరెడ్డి, వెలమలు పాలకులుగా ఏలుతూ 90శాతం ప్రజలను పాలించడమేమిటని ప్రశ్నించారు. ఎస్సి, ఎస్టి, బిసిలపక్షాన రాజకీయ నాయకత్వంలోపమో ఈ పరిస్థితికి కారణ మని అభిప్రాయపడ్డారు. బడుగు, బలహీన వర్గాలను కుక్యం చేస్తూ బలమైన ఉద్యమం ద్వారా సామాజిక న్యాయాన్ని సాధిస్తామన్నారు. అందుకు మహాజన సేన పార్టీ నిర్విరామ కృషి చేస్తుంద న్నారు. అన్నిరంగాల్లో బిసి రిజర్వేషన్ల సాధనకు ఉద్యమిస్తామన్నారు. ఉచిత విద్యఉచిత వైద్యం, యువతకు, మహిళలకు ప్రాధాన్యం, దేశవ్యాప్తంగా ఎస్సి, ఎస్టీ రిజర్వేషన్ల వర్గీకరణకు మహాజన సేన పార్టీ ఉద్యమిస్తుందని వివరించారు. వికలాంగులు, మహిళ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. 75 ఏండ్లుగా బిసి సిఎం ఎందుకు కాలేదని ఆలోచన చేయాలన్నారు. నాయకత్వం, పదవుల వ్యామోహంతోనే బిసిలు రాజ్యాధికారానికి వెనుకబడ్డారని అభిప్రాయపడ్డారు. రెడ్లను, వెలమలను తిట్టిన మాత్రాన బహుజనులకు రాజ్యాధికారం రాదన్నారు. మన ఓట్లు మనోడికే వేసేలా బహుజనుల్లో ఓటు చైతన్యం రావాలని అప్పుడే రాజ్యాధికారం సాధ్యమవు తుందని తెలిపారు. 2028కల్లా మహాజన సేన పార్టీకి మహాశక్తిగా రూపాంతరం చెందుతుందని పేర్కొన్నారు. సామాజికవేత్తలు ఉద్యమకారులు, మహిళలు, యువతఅంతా మహాజన సేన పార్టీకి మద్దతు ఇవ్వాలని కోరారు. సమావేశంలోజాతీయ నేతలు మంగమ్మ, పణ్ణుకరావు, పార్టీ ప్రతినిదులు గట్ల రాజన్న నేదు

## అక్షరాలే ఆయుధంగా జీవించిన అమర సాహితీవేత్త బోయి భీమన్న


కార్యక్రమంలో పాల్గొన్న జస్టిస్ సత్యనారాయణ ప్రసాద్

**చిక్కడపల్లి, సెప్టెంబరు 19 ప్రభాతవార్త:** అక్షరాలే ఆయుధంగా జీవించిన అమర సాహితీవేత్త బోయి భీమన్న అని విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ డాక్టర్ పి.సత్యనారాయణ ప్రసాద్ అన్నారు. శుక్రవారం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలోని కళాసుబ్బారావు కళావేదికలో గాన సభ నిర్వహణ లో ప్రఖ్యాత రచయిత డాక్టర్ బోయి భీమన్న యాదిలో జయంతి సభ అధ్యక్షుడు కళావిఎస్. జనార్దన మూర్తి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా న్యాయమూర్తి డాక్టర్ పి సత్యనారాయణ ప్రసాద్ పాల్గొని మాట్లాడుతూ ఆధునిక తెలుగు సాహిత్యంలో సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్న గొప్ప కవి అని అన్నారు. బోయి భీమన్న దళితుల పై ఆకృత్యాలను ఎండకడుతూ పాలేరు నాటకం రాసారు అని చెప్పారు ఆ నాటకం నాడు ఎందరినో చైతన్య పరిచింది అని గుర్తు చేశారు. ఆయన రాసిన గుడిసేలు కాలి పోతున్నాయి, సుధీర్ఘ కావ్యం కి కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు వచ్చిందన్నారు భీమన్న ప్రతిభ ను గుర్తించి ఆంధ్ర విశ్వవిద్యాలయం కళా ప్రపూర్ణ కేంద్రం పద్మ భూషణ్ అవార్డ్స్ ప్రదానం చేశారన్నారు. బోయి భీమన్న తన రచనలలో కుల మతాల కంటే మానవతకు ప్రాధాన్యమిచ్చారని, భీమన్న చూపిన సమరసతా మార్గం అందరికి అనుసరణీయం అని అన్నారు. కార్యక్రమంలో సాహితీ కిరణం సంపాదకుడు పొత్తూరి సుబ్బారావు, సెన్సార్ లో సభ్యుడు టి చంద్రశేఖర్ కవి పెద్దూరి వెంకట దాసు ,సంఘ సేవకుడు భవాని శ్రీనివాస్ పాల్గొన్నారు

## ఉత్తర భారత విద్యా సంస్థలు తెలంగాణను వదిలి వెళ్ళిపోవాలి : పడిమర్తి రవి డిమాండ్


ఇనిస్టిట్యూట్ ఎదుట జరిగిన ధర్నాలో మాట్లాడుతున్న డా.పిడమర్తి రవి

**సైఫాబాద్, సెప్టెంబరు 19 ప్రభాతవార్త:** ఉత్తర భారతదేశ విద్యా సంస్థలు, మార్వాడి విద్యా సంస్థలు దక్షిణ ప్రాంతం నుంచి వెళ్లిపోవాలని మార్వాడి గో బ్యాక్ జెఎసి వ్యవస్థాపకులు డా.పిడమర్తి రవి డిమాండ్ చేశారు. శుక్రవారం నారాయణగూడలోని కేశవ మెమోరియల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో జరిగిన కార్యకర్తల ధర్నాలో ఆయన మాట్లాడారు. దక్షిణాది రాష్ట్రాలపై ఉత్తరాది రాష్ట్రాల పెత్తనం ఏమిటని ప్రశ్నించారు. మార్వాడి విద్యా సంస్థ అయిన కేశవ మెమోరియల్ విద్యా సంస్థలు తెలంగాణ వారిని చాలా చులకనగా చూస్తూ తెలుగులో మాట్లాడితే వారిని అగౌరవపరుస్తూ లోపలికి రావద్దని, మీరు తెలుగులో మాట్లాడేవారని సంస్థ ఉద్యోగి అభిషేక్ తెలుగు వారిని తీవ్రంగా అవమానించారని ఆయన ఆరోపించారు. ఈ విషయంలో ఉన్నత విద్యా మండలి స్పందించాలని, కేశమ మెమోరియల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో డోనేషన్ల పేరుతో అక్రమంగా లక్షల కోట్ల రూపాయలు వసూలు చేశారని, ఆ డబ్బునంతా ఎవరి వద్ద తీసుకున్నారో తిరిగి వారికి చెల్లించాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో ఉత్తర భారత విద్యా సంస్థలైన ఆలెన్ ఫిజిక్స్ వాలా రీజోనెన్స్ కెరీయర్ పాయింట్ కోట రాజస్తాన్, అమిటి, నానో తదితర విద్యాసంస్థలు వెంటనే రాష్ట్రం నుంచి వెళ్ళిపోవాలని పిడమర్తి రవి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మార్వాడి గో బ్యాక్ జెఎసిలో బైరు నాగరాజ్‌గౌడ్, జక్కుల మధు, బోల్లేపల్లి స్వామిగౌడ్, ఎండి రహిం, హరిబాబు, బోరెల్లి సురేష్, శివవెంకట్‌గౌడ్, అందే కృష్ణ, కాటం శివ, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

### 22నుండి పాతబస్తీలో దేవి శరన్నవరాత్రి మహోత్సవాలు

**చార్మినార్,సెప్టెంబరు 19 ప్రభాతవార్త :** పాతబస్తీలోని పలు ప్రాంతాలలో శ్రీ దేవి శరన్నవరాత్రి మహోత్సవాలను ఈ నెల 22వ తేదీ నుంచి అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు.వివిధ దేవాలయాల కమి టి ప్రతినిధులు మందిరాలను సుందరంగా అలంకరిం చారు.సుల్తాన్‌షాహి శ్రీ జగదాంబ దేవాలయంలో అత్యంత భక్తి శ్రద్దలతో శ్రీ దేవి శరన్నవరాత్రి శత చండీ యజ్ఞ మహోత్సవాలను జరుపుతున్నామని మందిరం కమిటి చై ర్మన్ రాకేష్ తివారీ తెలిపారు.22న సామూహిక హారతి, 23న శ్రీ లలితా పారాయణము,26న,కుంకు మార్చన, మహా హారతి, 27న సామూహిక బతుకమ్మ కార్యక్రమం, అక్టోబరు 2న యజ్ఞ మహా పూర్ణహుతి కార్యక్రమం,రాత్రి 9 గంటలకు రధంపై అమ్మ వారి ఊరేగింపు తదితర కార్యక్రమాలను నిర్వహించనున్నామని ఆయన తెలియజే శారు.పాతబస్తీ ఘాన్సీ బజార్, కోకరి వాడి,షక్కర్‌కోట,ఝూలా,చేలాపుర, బండిఅడ్డ, రికాబ్‌గంజ్,పెట్లాబూర్జు,కాలీకమాన్,కసారట్ట ప్రాంతాలలో వేలాది మంది బెంగాలీలు ఉన్నారు.బెంగాలీలు పెద్ద ఎత్తున శ్రీ దేవి శరన్నవరాత్రి మహోత్సవాలను జరపటానికి అన్ని ఏర్పాట్లు చేశారు.
దాదాపు 15 బెంగాలీ అసోసియేషన్లు వేర్వేరు ప్రాంతాలలో శ్రీ దుర్గామాత విగ్రహాలను ప్రతిష్టించి కోట్లాది రూపాయల ఖర్చులతో వైభవంగా దసరా మహోత్సవాలను ఘనంగా జరపనున్నారు.

# ఆటలు ఆరోగ్యాన్ని పెంచుతాయి : ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్

**- మణికొండలో రూ.ఆరున్నర కోట్ల అభివృద్ధి పనులు ప్రారంభం**


మణికొండ చిత్రపురి కాలనీలో స్పోర్ట్స్ పార్కు ప్రారంభించి సరదాగా క్రికెట్ ఆడిన రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ దృశ్యం

**నార్సింగి, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త :** ఆటలు ఆరోగ్యంను పెంచుతాయని, అహ్లాదంను పంచుతాయని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ పేర్కొన్నారు. శుక్రవారం మణికొండ మున్సిపాలిటీ పరిధిలో కమీషనర్ ప్రదీప్ కుమార్, మాజీ చైర్మన్ నరేందర్ ముదిరాజ్, మాజీ వైస్ చైర్మన్ నరేందర్‌రెడ్డిలతో కలిసి రూ.6. 50.కోట్ల నిధులతో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను ప్రారంభించారు. చిత్రపురి కాలనీలో కమ్యూనిటీహాల్, స్పోర్ట్స్ పార్కులను ప్రారంభించారు. స్పోర్ట్స్ పార్కులో సరదాగా ఎమ్మెల్యే బ్యాటింగ్ చేసి స్థానికులను ఉత్సాహపరిచారు. అనంతరం ప్రకాశ్‌గౌడ్ మాట్లాడుతూ అభివృద్ధిలో రాజధానితో పోటీ పడుతున్నామని పేర్కొన్నారు. ప్రజల సమస్యలన్నింటిని వేగంగా పరిష్కరిస్తు, అవసరమైన మౌళిక వసతులు కల్పిస్తున్నామని వివరించారు. రూ.కోటిన 40.లక్షలతో కమ్యూనిటీహాల్, రూ.67లక్షలతో స్పోర్ట్స్ పార్కు, రూ.కోటి 86.లక్షలతో మూడు బీటీ రోడ్లు, రూ.కోటిన్నరతో రోడ్లు, రూ.50.లక్షలతో సెంట్రల్ మీడియన్ నిర్మాణం, రూ.50. లక్షలతో వైఎస్సార్ కాలనీలో ఖాళీ స్థలాల అభివృద్ధి పనులు చేయించడం జరిగిందన్నారు. ప్రజలు ఏ సమస్య ఉన్నా నేరుగా మున్సిపల్ కార్యాలయంలో ఫిర్యాదు చేయాలని, అత్యవసరమైతే నన్ను సంప్రదించాలని ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ స్పష్టం చేశారు. నేనున్నదే ప్రజాసేవ చేసేందుకని, ఏ సమయంలో నాకు ఫోన్ చేసినా స్పందిస్తానని వివరించారు. ఈ కార్యక్రమంలో గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్ ముదిరాజ్, మాజీ ఫ్లోర్ లీడర్ కే.రామకృష్ణారెడ్డి, నాయకులు జితేందర్, శ్రీరాములు, నీలేష్‌దూబే, కుమార్, హైమాంజలి అనిల్ కుమార్ పాల్గొన్నారు.

## అక్కినేని, భానుమతి పాత్రలు ఒక జీవితసారాంశం : సిరికొండ మధుసూదనాచారి


అక్కినేని, భానుమతి సంగీత పురస్కార గ్రహీతలతో మధుసూదనాచారి, లంక, రేలంగి, ఎస్వీరామారావు, విజయదుర్గ తదితర అతిథులు

**రవీంద్రభారతి, సెప్టెంబరు 19 ప్రభాతవార్త :** తెలుగు సినీపరిశ్రమను ఎంతగానో ప్రభావితం చేసింది ఎన్టీరామారావు, అక్కినేని, భానుమతి చేసినంత మరొకరు చేయలేరని తెలంగాణ రాష్ట్ర తొలి శాసనసభాపతి సిరికొండ మధుసూదనాచారి అన్నారు. తెలుగు చలనచిత్ర పరిశ్రమను విశ్వవిఖ్యాతి చేసిన ఎన్టీ.రామారావు, అక్కినేని నాగేశ్వరరావు, ఎస్వీరంగారావు, శోభన్‌బాబు, కృష్ణ, భానుమతి, సావిత్రి, జమునల నటన ఒక జీవితసారం, సారాంశమన్నారు. తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతికశాఖ సౌజన్యంతో యువకళావాహిని ఆధ్వర్యంలో రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో అక్కినేని, భానుమతి సంగీత పురస్కారాల ప్రదానోత్సవం ఘనంగా జరిగింది. సంస్థ అధ్యక్షుడు లంక లక్ష్మీనారాయణ సభాధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సిరికొండ మదుసుధనాచారి విశిష్ట అతిథులు రేలంగి నరసింహారావు, విజయదుర్గ, ఎస్వీ రామారావు, ఎం.ఎ.హమీద్ తదితరులతో కలిసి శశికళాస్వామి, బాలకామేశ్వరరావు, డి.శైలజా ప్రసాద్‌లను ఘనంగా సత్కరించి శతాధిక జయంతులు జరుపుకొంటున్న తెలుగు సినీ దిగ్గజాలు డా. అక్కినేని నాగేశ్వరరావు, డా. భానుమతిల పేరున అక్కినేని-భానుమతి సంగీత పురస్కారాలను ప్రదానంచేసి శుభాభినందనలు తెలిపారు. అనంతరం పురస్కార స్వీకర్తలు తమ స్పందన తెలిపారు.

### రాష్ట్ర హెరిటేజ్ డైరెక్టర్‌గా ప్రొఫెసర్ అర్జునరావు బాధ్యతలు


అర్జున్‌రావును సన్మానిస్తున్న చరిత్రకారులు

**హైదరాబాద్, సెప్టెంబరు 19,ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర పురావస్తు మ్యూజియంల విభాగానికి కొత్త డైరెక్టర్‌గా ఉస్మానియా యూనివర్సిటీ మాజీ ప్రిన్సిపాల్, డీన్ చరిత్ర శాఖ అధ్యక్షులు సీనియర్ ప్రొఫెసర్ అర్జున్ రావు కూతాడిని నియమించింది.ఈమేరకు ఆయన శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈసందర్భంగా ఆయనకు పలువురు ఆత్మీయులు శుభాకాంక్షలు తెలిపారు.ఈసందర్భంగా ప్రొఫెసర్ అర్జున్‌రావు మాట్లాడుతూ.. తెలంగాణలోని చారిత్రక స్మారకాలు, వారసత్వ కట్టడాలు, మ్యూజియంల అభివృద్ధి, సంరక్షణ, ఆధునికీకరణపై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు తెలిపారు. అలాగే, తెలంగాణ ప్రాచీన చరిత్రను ప్రపంచానికి పరిచయం చేయడంలో మరింత ముందడుగు వేయాలని తన సంకల్పాన్ని వ్యక్తం చేశారు. ఈ అవకాశం కల్పించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రి జూపల్లి కృష్ణరావులకు ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు.ఈ సందర్భంగా చరిత్రకారులు, విద్యావంతులు, మేధావులు, పరిశోధకులు ప్రొఫెసర్ అర్జున్ రావు కూతాడి గారికి అభినందనలు తెలియజేశారు.

### రానున్న రోజుల్లో బహుజనులదే రాజ్యాధికారం

**దక్షిణాది సిద్ధాంతకర్త ప్రొఫెసర్ గాలి వినోద్ కుమార్**


సమావేశంలో మాట్లాడుతున్న గాలివినోద్‌కుమార్ తదితరులు

**హైదరాబాద్, సెప్టెంబరు 19,ప్రభాతవార్త:** రానున్న రోజుల్లో 90శాతం బహుజనులదే రాజ్యాధికారమని, రేవంత్ రెడ్డి చివరి రెడ్డి ముఖ్యమంత్రి అని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా ( ఆర్పిఐ) రాష్ట్ర అధ్యక్షులు దక్షిణాది సిద్ధాంతకర్త ప్రొఫెసర్ గాలి వినోద్ కుమార్ అన్నారు. ఈమేరకు శుక్రవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో "తెలంగాణలో ప్రత్యామ్నాయ రాజకీయాలు -బహుజన పార్టీల పాత్ర" అనే అంశం పై రౌండ్‌టేబుల్ సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా భారతీయ సమాజ్ సంఘ్ జాతీయ కన్వీనర్ భగవాన్ గవాయ్, తెలుగు రాష్ట్రాల ఇంచార్జ్ మేజర్ చంద్రకాంత్ హాజరుకాగా వారితో కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆర్పిఐ ఆధ్వర్యంలో తెలంగాణ బహుజన కూటమిని ఏర్పాటు చేశారు. విసికె పార్టీ, సమన్వదీ పార్టీ, రాజ్యాధి కార పార్టీ, బహుజన లెఫ్ట్ పార్టీ (సూర్యప్రకాశ్ తెలంగాణ మహాజన సేన, తెలంగాణ రాజ్యాధికార పార్టీ (తీన్మార్ మల్లన్నతోపాటు మైనార్టీ, ఎస్టి పార్టీలను తెలంగాణ బహుజన కూటమిలో భాగస్వామ్యంగా ఉన్నాయన్నారు. బడుగు, బలహీన వర్గాలను రాజకీయ అధికారం తేవడం ఈ కూటమి లక్ష్యమని గాలి వినోద్కుమార్ స్పష్టంచేశారు. ఈసమావేశంలో ఆర్పిఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గవ్వల శ్రీకాంత్ కోశాధికారి కె. మురళి, భారతీయ బౌద్ధ వింగ్ సెంతోల్ గణేశ్, మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎజాజ్ హుస్సేన్ తదితరులు పాతాన్నారు.

### రేబీస్ ఫ్రీ తెలంగాణలో అందరం భాగస్వాములవుదాం

**- బండ్లగూడ కార్పోరేషన్ కమిషనర్ శరత్‌చంద్ర**



కుక్కలకు ర్యాబీస్ వాక్సినేషన్ కార్యక్రమంలో పాల్గొన్న కమీషనర్ శరత్‌చంద్ర.

**నార్సింగి, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త :** రాబీస్ ఫ్రీ తెలంగాణను తీర్చిదిద్దుటకు రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నంలో మనమంతా భాగస్వాములం అవుదామని బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్ కమీషనర్ శరత్‌చంద్ర పేర్కొన్నారు. శుక్రవారం కార్పొరేషన్ కార్యాలయం ఆవరణలో స్వచ్ఛతహీసేవా కార్యక్రమంలో భాగంగా కుక్కలకు ర్యాబీస్ వాక్సినేషన్ కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్భంగా కమీషనర్ శరత్‌చంద్ర మాట్లాడుతూ కుక్కల కాటు వలన చాలా మంది ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ఈ ఇబ్బందులను తగ్గించేందుకు ఉచితంగా రాబీస్ టీకాలు వేయించడం జరుగుతుందన్నారు. ఈ టీకాలు వేయించుకున్న కుక్కలు కరిచినా మనుషులకు ప్రాణాపాయం ఉండదన్నారు. కుక్కలు పెంచుకునే యజమానులు క్రమం తప్పకుండా రాబీస్ సూదులు వేయించాలని సూచించారు. వీధి కుక్కల సంఖ్యను తగ్గించేందుకు బ్లూక్రాస్ సంస్థతో కుక్కలకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేయిస్తున్నామని వివరించారు. దీంతో చాలా వరకు వీధి కుక్కల బెడద తగ్గుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి చంద్రశేఖర్‌రెడ్డి, మేనేజర్ పర్వతాలు, ఎస్.ఐ వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపై దాడిచేసిన కుమారుడికి జైలు శిక్ష

**ముషీరాబాద్, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త:** ముషీరాబాద్ నియోజకవర్గం భోలక్‌పూర్‌లో తల్లిపై దాడిచేసిన కుమారుడికి పది రోజులు జైలు శిక్ష వేస్తూ 13వ మెట్రో పాలిటన్ మేజిస్ట్రేట్ తీర్పు నిచ్చారు. గాంధీనగర్ సీఐ ఎన్.బోస్ కిరణ్ తెలిపిన వివరాల ప్రకారం ఇటీవల నాచారం తారక రామారావు(40) అనే వ్యక్తి మద్యం మత్తులో తల్లిపై దాడి చేయగా గాంధీనగర్ పోలీసులు అతనిని అరెస్ట్ చేశారు. సెంట్రల్ జోన్ డీసీపీ కే.శిల్పవల్లి ఆదేశాల మేరకు కేసు నమోదు చేసి, విచారణ జరిపి, కోర్టుకు హాజరుపరచగా 13వ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ నిందితుడికి 10 రోజులు జైలు శిక్ష విధిస్తూ తీర్పు నిచ్చారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ తల్లి తండ్రులపై హింసను ఎట్టి పరిస్థితులలో సహించబోమని, బాధితులకు హైదరాబాద్ సిటీ పోలీస్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని స్పష్టం చేశారు.

## బెట్టింగులకు పాల్పడుతున్న ఏడు మంది అరెస్టు

**చార్మినార్,సెప్టెంబరు 19 ప్రభాతవార్త :** ఆన్‌లైన్ యాప్‌లో బెట్టింగులకు పాల్పడుతున్న ఏడు మందిని బహదూర్‌పుర పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.వారి వద్ద నుంచి ఇరవై ఐదు వేల రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నారు.బహదూర్‌పుర పోలీసుల కథనం ప్రకారం...పాతబస్తీ ఘాన్సీ బజార్‌కు చెందిన గిరీష్ అగర్వాల్ (39),పెట్లాబూర్జుకు చెందిన మణీందర్ పాల్ సింగ్ (36),రాజస్థాన్‌కు చెందిన పవన్ కుమార్ (31),కిషన్ శర్మ (25),పెట్లాబూర్జుకు చెందిన మోహిత్ అగర్వాల్ (27),హయత్‌నగర్‌కు చెందిన రాహుల్ అగర్వాల్ (32),పురానాపూల్‌కు చెందిన సురేష్ సోనీ (32)లు ఆన్‌లైన్ యాప్‌లో బెట్టింగులకు పాల్పడుతున్నారు.కాగా వెస్ట్ జోన్ టాస్క్‌ఫోర్సు పోలీసులు ఏడుగురిని శుక్రవారం బహదూర్‌పురలో అదుపులోకి తీసుకున్నారు. టాస్క్‌ఫోర్సు పోలీసులు తదుపరి విచారణ నిమిత్తం వీరిని బహదూర్‌పుర పోలీసులకు అప్పగించారు.ఈ కేసును బహదూర్‌పుర పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు

## పురివిప్పిన పాత కక్షలు

(మొదటి పేజీ తరువాయి)

సంచలనంగా మారింది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం దూలపల్లి గంగస్థాన్‌లో నివాసం ఉంటున్న చెందిన దుర్గం శ్రీకాంత్‌గౌడ్ (38), దూలపల్లి అయ్యప్పస్వామి దేవాలయం సమీపానికి చెందిన మహ్మద్ ఆలీతో పాటు మరో ముగ్గురు వ్యక్తులు స్నేహితులు. వీరంత పలు భూవివాదాల్లో కీలకపాత్ర పోసిస్తుంటారని సమాచారం. కాగా గురువారం రాత్రి దూలపల్లిలోని స్టీల్ సిటి సమీపంలో స్నేహితుల మధ్య నెలకొన్న పాతకక్షలతో ఒకరినొకరు రాడ్లతో దాడి చేసుకున్న సంఘటనలో శ్రీకాంత్ గౌడ్ అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందగా... అలీ అనే వ్యక్తి కొన ఊపిరితో సూరారంలోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు సమాచారం. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని శ్రీకాంత్‌గౌడ్ మృతదేహాన్ని గాంధీ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. కాగా ఈ హత్యకు గల కారణాలు తెలియాల్సి ఉన్నవి.

## శ్రీరామ్‌నగర్ ముంపు సమస్యకు చెక్

(మొదటి పేజీ తరువాయి)

స్థలంలోంచి కాలువ నిర్మాణం..శ్రీరాంనగర్ కాలనీని ముంచెత్తిన వరద నీరు హుస్సేన్‌సాగర్ నాలాలో కలిసేలా ఇక్కడ ఉన్న ఖాళీ స్థలంలో కాలువ నిర్మాణాన్ని చేపట్టి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామని రంగనాథ్ చెప్పారు. కాలువ తవ్వకం పనులను హైడ్రా కమిషనర్ పరిశీలించారు. శ్రీరాంనగర్ కాలనీలో చేరిన వరద నీటిని హైడ్రా హెవీ మోటర్లు పెట్టి తోడించడాన్ని చూశారు. ఇక్కడ ఖాళీ స్థలం ప్రభుత్వానికి చెందినదని.. ఇందులోంచి గతంలో ఉన్న పైపులైన్లను పునరుద్ధరిస్తున్నామని కమిషనర్ చెప్పారు. ఒక వేళ ఈ స్థలం తమదని ఎవరైనా చెబితే.. టీడీఆర్ కింద నష్టపరిహారానికి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అంతేకాని గతంలో ఉన్నపైపులైన్లను క్లోజ్‌చేయడం సరికాదన్నా రు. వరద తగ్గాక పూడికను తొలగిస్తాందోమలగూడలోని గగన్‌మహల్ ప్రాంతం, హుస్సేన్‌సాగర్ నాలాలో పూడికను తొలగిస్తే చాలా వరకు సమస్య పరిష్కారం అవుతుందని స్థానికులు హైడ్రా కమిషనర్‌కు తెలిపారు. హుస్సేన్‌సాగర్ నాలాలో వరద ప్రవాహ తీవ్రతను, ఆటంకాలను అక్కడ నీట మునిగిన అపార్టుమెంట్లు పైకి ఎక్కి కమిషనర్ పరిశీలించారు. నాలా ఆక్రమణలతో పాటు.. వరద సాఫీగా సాగకపోవడానికి కారణాలను తెలుసుకున్నారు. వరద పోటెత్తడంతోనే పరిసరాల్లోకి నీళ్లు వచ్చి చేరుతోందన్నారు. వరద ప్రవాహ తీవ్రత తగ్గిన వెంటనే జేసీబీలను కాలువలోకి దించి పూడికను తొలగిస్తామని ఏవీ రంగనాథ్ హామీ ఇచ్చారు. అలాగే కాలువలో ఆక్రమణలను కూడా తొలగిస్తామన్నారు.

**అశోక్‌నగర్‌లో కాలువను విస్తరిస్తాం.**

అశోక్‌నగర్‌లోంచి హుస్సేన్‌సాగర్ వరద కాలువను అనుసంధానం చేసే నాలాను విస్తరిస్తామని హైడ్రా కమిషనర్ చెప్పారు. భారీ వర్షాలు పడినప్పుడు ఇందిరాపార్కు నుంచి వచ్చే వరద మొత్తం అశోక్‌నగర్ మీద పడుతోందని.. ఇక్కడ ఉన్న కాలువను ఆక్రమించి నిర్మాణం చేయడంతో ఇబ్బంది తలెత్తుతోందని స్థానికులు కమిషనర్‌కు వివరించారు. దీంతో వరద 6 అడుగుల మేర నిలిచిపోయి..ఆఖరుకు హుస్సేన్‌సాగర్ వరద కాలువకు దేవాలయం వద్ద ఉన్న రిటైనింగ్ వాల్ పడిపోయిందని స్థానికులు ఫిర్యాదు చేశారు. ఆ ప్రాంతాలను పర్యటించిన హైడ్రా కమిషనర్ వెంటనే రిటైనింగ్ వాల్ నిర్మాణానికి చర్యలు తీసుకోవడంతో పాటు.. అశోక్‌నగర్‌లో నాలాను విస్తరించాలని అధికారులను ఆదేశించారు. హైడ్రా అదనపు సంచాలకులు వర్ల పాపయ్య, డీఎఫ్‌వోలు యజ్ఞ నారాయణ, గౌతం, జిహెచ్ఎంసి సర్కిల్-15 డిప్యూటీకమిషనర్ రామానుజుల రెడ్డి, ఇరిగేషన్ డిప్యూటీ ఇంజినీరు శ్రీనివాస్, బిజెపి సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయ్‌కుమార్ తదితరులు హైడ్రా కమిషనర్ పర్యటనలో ఉన్నారు.

### 23 నుంచి శ్రీవారి బ్రహ్మోత్సవాలు : ఈఓ సత్య మూర్తి



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న శ్రీవెంకటేశ్వర పెరుమాల్ దేవాలయం ఈఓ సత్య మూర్తి

**కంటోన్మెంట్,సెప్టెంబర్ 19 ప్రభాతవార్త:** సికింద్రాబాద్ శివాజీ నగర్‌లో ప్రసిద్ధిగాంచిన శ్రీ వెంకటేశ్వర పెరుమాళ్ దేవాలయంలో ఈ నెల 23 నుంచి వచ్చే నెల 2వ తేదీ వరకు శ్రీవారి బ్రహ్మోత్సవాలు భారీ ఎత్తున నిర్వహించందుకు సన్నాహాలు చేస్తున్నామని ఆలయ ఈఓ కె.పి.సత్య మూర్తి,ప్రధాన అర్చకులు రాజులు తెలిపారు. శుక్రవారం ఆలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ ఈ నెల 23న అంకురార్పన, 24న శేషవాహన సేవ,కల్పవృక్షం వాహన సేవ, హంసవాహన సేవ, గరుడ వాహన సేవలతో పాటు వచ్చే నెల 2న ఉదయం చక్రస్నానం, దసరా, సర్వదర్శనం, మహాపూర్ణాహుతి, జమ్మి ఉత్సవం, ద్వాదశారాధణ, గజ అవరోహణం,10వ తేదీన 108 కలశాభిషేకము వంటి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు తెలిపారు. స్వామి వారిని దర్శించుకునేందుకు భక్తులకు ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

### కంటోన్మెంట్ వాణి ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలి : ఎమ్మెల్యే శ్రీగణేష్



విద్యుత్ అధికారులతో సమావేశమైన కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ తదితరులు

**కంటోన్మెంట్,సెప్టెంబర్ 19 ప్రభాతవార్త:**
కంటోన్మెంట్ వాణిలో వచ్చిన ఫిర్యాదులు, అర్జీలను త్వరిత గతిన పరిష్కరించాలని కంటోన్మెంట్ ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేష్ విద్యుత్ అధికారులకు అదేశాలు జారీ చేశారు. శుక్రవారం ఆయన పికెట్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎలక్ట్రిసిటీ సూపరిడెంట్ ఇంజనీర్ గోప్య, డివిజనల్ ఇంజనీర్ సుబ్బారెడ్డిలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రజల నుంచి వచ్చిన వినతిపత్రాలను త్వరిత గతిని పరిష్కరించాలన్నారు.

### ఉత్తమ విద్యార్థిని అవార్డు అందుకున్న దేదీప్య



అవార్డు అందుకుంటున్న దేదీప్య

**కెపిహెచ్‌బి కాలనీ, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త**
కూకట్‌పల్లిలోని భారత్ వికాస్ పరిషత్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం ఇచ్చే ఉత్తమ విద్యార్థి పురస్కారంలో భాగంగా ఈ సంవత్సరం కూకట్‌పల్లి డివిజన్‌లోని దీనబంధు కాలనీ కాకతీయ హై స్కూల్ నుండి పదవతరగతి చదువుతున్న డి. దేదీప్యను ఉత్తమ విద్యార్థినిగా ఎంపిక కాగా వారు అవార్డును అందజేశారు. అనంతరం కాకతీయ స్కూల్ డైరెక్టర్ తిరుపతి రావు మాట్లాడుతూ విద్యార్థిని దేదీప్య ఎంతో శ్రద్ధతో చదివి ఉత్తమ విద్యార్థిగా ఎంపికవ్వడం తనకు ఎంతో ఆనందంగా ఉందంటూ ఇలానే మన స్కూల్ ప్రతీ విద్యార్థి శ్రద్ధతో చదివి ఎంతో ఉన్నతస్థాయికి ఎదిగి తల్లితండ్రులకు, పాఠశాల యాజమాన్యానికి మంచిపేరు తేవాలంటూ ఇలాంటి పురస్కారాలు మరెన్నో సాధించాలని అన్నారు. విద్యార్థిని తల్లి నాగమణి మాట్లాడుతూ దేదీప్యకు ఉత్తమ విద్యార్థి అవార్డు రావడం ఎంతో గర్వకారణంగా ఉందని తన ఆనందాన్ని వ్యక్తం చేస్తూ కాకతీయ హై స్కూల్ యాజమాన్యానికి, ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కే. ఎస్.యెన్. మూర్తి వైస్ ప్రిన్సిపాల్ పరమేశ్వరి, స్కూల్ ఉపాధ్యాయని ఉపాధ్యాయులు విజయలక్ష్మి ‌ ‌ ‌ ౖ, మేరీ, ఆనంద్, మద్దిలేటి, సింధూర్ ప్రభానంద్, ఆఫీస్ స్టాఫ్, కవిత, దుర్గ భవాని, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

### కూకట్‌పల్లిలో విధులను బహిష్కరించిన న్యాయవాదులు



నిరసన తెలుపుతున్న న్యాయవాదులు

**కెపిహెచ్‌బి కాలనీ, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త**
మంచాలలో అడ్వకేట్‌పై దాడిని నిరసిస్తూ శుక్రవారం కూకట్‌పల్లి కోర్టులో విధులను న్యాయవాదులు బహిష్కరించి నిరసన తెలియజేశారు. రంగారెడ్డి జిల్లా కోర్టు పరిధిలోని మంచాలలో న్యాయవాదిపై జరిగిన దాడిని నిరసిస్తూ తెలంగాణ అడ్వకేట్ ఫెడరేషన్ ఇచ్చిన పిలుపుమేరకు కూకట్‌పల్లి కోర్టు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉదయం న్యాయవాదులు కోర్టు విధులను బహిష్కరించి నిరసన తెలిపారు. ఇటీవల తరచూ దాడుల జరుగుతుండడం పట్ల న్యాయవాదులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. అట్రాసిటీ చట్టం తరహా అడ్వకెట్ల ప్రొటెక్షన్ యాక్ట్ తీసుకురావాల్సిన తక్షణ అవసరం ఉందని సీనియర్ న్యాయవాదులు అభిప్రాయపడ్డారు. ఈ విషయంలో ప్రభుత్వం స్పందించి డ్రాఫ్ట్ రూపొందించి చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగం కల్పించిన పౌరుల హక్కులను కాపాడటం కోసం నిరంతరం శ్రమిస్తున్న అడ్వకేట్లకు రక్షణ కల్పించకపోతే సామాన్యుల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. న్యాయం కోసం పోరాడుతున్న అడ్వకేట్లు నిత్యం ఇటు పోలీసులతో, అటు దుండగులతో ఇబ్బందులను ఎదుర్కోవాల్సి రావడం దురదృష్టకరమన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ అమలు చేయడంపై సీరియస్‌గా దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. కూకట్‌పల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షులు పి గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ నిరసన కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సుదర్శన్ రెడ్డి, బార్ కార్యవర్గ సభ్యులు, సీనియర్, జూనియర్ న్యాయవాదులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### దసరా సెలవులకు ప్రత్యేక బస్సులు : ఈడి రాజశేఖర్

**కంటోన్మెంట్,సెప్టెంబర్ 19 ప్రభాతవార్త:** దసరా సెలవుల్లో గ్రేటర్ హైదరాబాద్‌లోని వివిధ కళాశాలలు, పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు తమ సొంత ఊర్లు, స్వస్థలాలకు వెళ్లేందుకు హాస్టల్స్,కాలేజీల నుంచే ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేస్తున్నామని ఆర్టీసి గ్రేటర్ హైదరాబాద్ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎం.రాజశేఖర్ తెలిపారు. గురువారం ఆయన ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ సికింద్రాబాద్ నుంచి కరీంనగర్,వరంగల్, మహబూబ్ నగర్,నిజామాబాద్, జగిత్యాల,గోదావరిఖని, మంచిర్యాల్, ఆదిలాబాద్, నిర్మల్,కమారెడ్డి,పెద్దపల్లి, సూర్య పేట్,కోదాడ, కొత్తగూడెం,ఖమ్మం, ఆర్మూర్ ప్రాంతాలకు వెళ్ళాల్సిన విద్యార్థిని, విద్యార్థులకు ప్రత్యేక బస్‌లను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. అవసరమైన వారు 9959226148 కూకట్‌పల్లి (డివిఎం),9959226142 సికింద్రాబాద్ డివిఎం) 9959226136 హయత్ నగర్ డివిఎం, 9959226129 చార్మినార్ డివిఎం నెంబర్లను సంప్రదించాలని ఆయన తెలిపారు.

## మెస్ బిల్లులు, అద్దె భవనాల బకాయిలు తక్షణమే చెల్లించాలి

### -రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య హెచ్చరిక



వార్డెన్‌ల సమావేశంలో మాట్లాడుతున్న ఆర్.కృష్ణయ్య. చిత్రంలో గుజ్జ కృష్ణ, నీల వెంకటేష్ తదితరులు

**సైఫాబాద్, సెప్టెంబరు 19 ప్రభాతవార్త:** గత 16 నెలలుగా ఎస్టీ హాస్టల్స్‌కు చెల్లించవలసిన మెస్ బిల్లులను, 28 నెలలుగా హాస్టల్ అద్దె భవనాలకు ఇవ్వాల్సిన అద్దెలను ప్రభుత్వం తక్షణమే చెల్లించాలని రాజ్యసభ సభ్యుడు, జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. లేని పక్షంలో దసరా తరువాత హాస్టల్ విద్యార్థులను ప్రజా భవన్, రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి నివాసంలో ముహరించి ఆందోళన చేపడతామని ఆయన హెచ్చరించా రు. సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, నిరుద్యోగ జెఎసి ఛైర్మన్ నీల వెంకటేష్ అధ్యక్షతన శుక్రవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన హాస్టల్ వార్డెన్‌ల సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఎస్టీ హాస్టల్స్‌లో ప్రభుత్వం మెస్ బిల్లులు చెల్లించకపోవడంతో నిత్యావసర వస్తువులకు వార్డెన్‌లు బిల్లులు చెల్లించలేక ఆనేక ఇబ్బందులకు గురవుతున్నారని, అప్పులు తెచ్చి అతి కష్టం మీద కొనసాగిస్తున్నారని, వడ్డీలు కట్టలేక అల్లాడి పోతున్నారని, కూరగాయలు, మాంసం, గుడ్లు, ఇతర నిత్యావసర వస్తువులు సరఫరా చేసిన వారికి డబ్బులు ఇవ్వకపోవడంతో ఇబ్బందులకు గురవుతున్నారని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ, బిసి హాస్టల్స్‌లో లక్షలాది మంది విద్యార్థులు అద్దె భవనాలలో ఉంటున్నారని అద్దె భవనాల యాజమానులకు ప్రభుత్వం గత 28 నెలలుగా అద్దెలు చెల్లించలేదని, టోకెన్లు కూడా జారీ చేశారు కాని బిల్లులు పాస్ చేయడం లేదని, దీంతో వార్డెన్లు బ్యాంక్‌లలో అప్పులు తెచ్చి భవనాలు కట్టిన వారికి బ్యాంక్‌లకు చెల్లించకపోవడంతో బ్యాంక్‌లు భవనాలను స్వాదీనం చేసుకుని వేలం వేస్తామని ప్రకటిస్తున్నాచని ఆయన విచారం వ్యక్తం చేశారు. ఎస్టీ కాలేజీ హాస్టల్స్‌లో సరిపోను హాస్టల్స్ లేవని, చాలా మంది విద్యార్థులకు హాస్టల్స్‌లో సీట్లు లభించడం లేదని ముఖ్యంగా రంగారెడ్డి, నల్లగొండ, హైదరాబాద్ జిల్లాలో ఎస్టీ హాస్టల్స్ డిమాండ్ ఎక్కువగా ఉందన్నారు. హాస్టల్స్ బిల్లులు చెల్లించాలని పలు మార్లు రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి, ఉన్నతాధికారులకు ఆనేక సార్లు వినతి పత్రాలు సమర్పించినా పట్టించుకోవడం లేదని ఆర్.కృష్ణయ్య ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సిఎం రేవంత్‌రెడ్డి జోక్యం చేసుకుని బిల్లులను చెల్లించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో వివిధ జిల్లాల నుంచి వచ్చిన హాస్టల్ వార్డెలతో పాటు బిసి నాయకులు జి.అనంతయ్య, నందగోపాల్, శివకుమార్‌యాదవ్, నరేష్‌గౌడ్, రవియాదవ్, చిక్కుడు బాలయ్య ముదిరాజ్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## స్మశాన వాటిక స్థలాన్ని కాపాడాలంటూ మంత్రికి వినతి



మంత్రి వివేకు వినతి పత్రం అందజేస్తున్న ఇబ్రహీం బాగ్ స్మశాన వాటిక పరిరక్షణ సంఘం సభ్యులు

**మెహిదీపట్నం, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త** : లంగర్ హౌస్ ఇబ్రహీం బాగ్ కు చెందిన స్మశాన వాటిక స్థలాన్ని కాపాడాలని కోరుతూ స్మశాన వాటిక పరిరక్షణ సంఘం అధ్యక్షులు సిరుగు మల్లే రాజు వస్తాద్ ఆధ్వర్యంలో మంత్రి వివేక్ వెంకటస్వామికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం లంగర్ హౌస్ ఇబ్రహీం బాగ్ లోని 17 ఎకరాల గైరాన్ భూమిని తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ కు కేటాయించడంతో ఇబ్రహీం బాగ్ ప్రజలకు దహన సంస్కారాలు చేసుకోలేని పరిస్థితి నెలకొంటుందని వివరించారు. 17 ఎకరాల గైరాన్ భూమి స్థలం ప్రభుత్వం స్మశాన వాటికకు కేటాయించడంతో అనేక సంవత్సరాలుగా దహన సంస్కారాలు చేసుకొని సమాధులను నిర్మించుకోవడం జరిగిందన్నారు. స్మశాన వాటిక స్థలాన్ని ప్రైవేట్ సంస్థకు లీజుకు ఇవ్వడాన్ని వెంటనే రద్దు చేయాలని కోరారు. స్పందించిన మంత్రి స్మశాన వాటిక స్థలం విషయాన్ని ముఖ్యమంత్రితో మాట్లాడి ఇబ్రహీంబాద్ ప్రజలకు న్యాయం జరిగేందుకు కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగిందని రాజు వస్తాద్ తెలిపారు. వినతి పత్రం అందించిన వారిలో ప్రధాన కార్యదర్శి వి.ఎస్. రాజు సహాయక కార్యదర్శి రాకేష్, సభ్యులు విశాల్ లు ఉన్నారు.

## దేశాభివృద్ధిని చాటిచెప్పాలి

### - రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు రామచందర్ రావు



**అత్తాపూర్ సెప్టెంబరు19 ,ప్రభాతవార్త :** బిజెపి బలోపేతానికి నాయకులు కలిసికట్టు పనిచేస్తూ కేంద్ర పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు రామచందర్ రావు మైలార్‌దేవ్‌పల్లి బిజెపి నేతలకు దిశానిర్దేశం చేశారు.శుక్రవారం రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు రామచందర్ రావును మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ సీనియర్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా రామచందర్ రావు మాట్లాడుతూ... డివిజన్‌లో జరగబోయే పార్టీ అభివృద్ధి కార్యక్రమాలు గురించి చర్చించారు.వచ్చే ఎన్నికలలో బిజెపి గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మోడీ చేస్తున్న అభివృద్ధి చాటిచెప్పాలని సూచించారు.రామచందర్ రావును కలిసిన వారిలో డివిజన్ అధ్యక్షులు సురెడ్డి వినయ్ రెడ్డి,అసెంబ్లీ కన్వీనర్ మల్లేశ్ యాదవ్ ,ఓబీసీ రాష్ట్ర నాయకుడు ఆడికే రాజు ,ఎస్సీ మోర్చా పార్లమెంట్ కన్వీనర్ జోగు రవి ,ఓబీసీ అసెంబ్లీ కన్వీనర్ బొమ్మ రాజు నర్సింహ, గుదూరి అంజి ,సామా రాహుల్ రెడ్డి రాంప్రసాద్ గౌడ్ లు ఉన్నారు.

### 8వ వేతన కమిషన్ తక్షణమే అమలు చేయాలి : చిలుక స్వామి

**కంటోన్మెంట్,సెప్టెంబర్ 19 ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల న్యాయమైన కోర్కెల సాధన కోసం సంఘటితంగా ఉద్యమించాలని దక్షిణ మధ్య రైల్వే మజ్దూర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ సి.హెచ్.శంకర్ రావ్, అసిస్టెంట్ డివిజనల్ సెక్రటరీ, సీసీ.ఎస్.ప్రెసిడెంట్ డాక్టర్ చిలుక స్వామి, డివిజనల్ కార్యదర్శి రవిందర్‌లు డిమాండ్ చేశారు. ఆల్ ఇండియా రైల్వే ఫెడరేషన్, రైల్వే మజ్దూర్ యూనియన్ పిలుపు మేరకు శుక్రవారం సికింద్రాబాద్‌లోని రైల్ నిలయం,సంచాలన్ భవన్, హైదరాబాద్ భవన్‌లతో పాటు 33 బ్రాంచ్‌లలో ఎస్.సీ. ఆర్.ఎంయు. ఆధ్వర్యంలో ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా రైల్వే ఉద్యోగులు తమ హక్కుల సాధన కోసం పోరాటం చేస్తున్నప్పటికి కేంద్ర ప్రభుత్వం స్పందించకపోవడం సరైంది కాదన్నారు. 8వ వేతన సంఘాన్ని వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. వివిధ బ్రాంచ్‌లకు చెందిన మజ్దూర్ యూనియన్ నేతలు పెద్ద సంఖ్యలో పాల్గొని కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఆందోళన చేశారు.

### ధైర్యంగా ఉండు.. మేమంతా అండగా ఉంటాం : ఎమ్మెల్యే

**నార్సింగి, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త :** ధైర్యంగా ఉండూ, మేమంతా నీకు అండగా ఉంటామని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ రాజ్ కుమార్‌కు భరోసా కల్పించారు. శుక్రవారం మణికొండ మున్సిపాలిటీ వెంకటేశ్వర కాలనీలో ఉన్న రాజ్ కుమార్ ఇంటికెళ్లి ఆయనను ఎమ్మెల్యే పరామర్శించారు. దాడికి గల కారణాలపై ఆరా తీశారు. కాలనీ సమస్యలపై, అభివృద్ధిపై మాట్లాడుకోవాలి, బేదాభిప్రాయాలుంటే చర్చల ద్వారా పరిష్కరించుకోవాలని, ఇలా భౌతిక దాడులు చేసుకోవడం సరైంది కాదని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అందరూ సమయంనంతో వ్యవహరించాలని సూచించారు. వెంకటేశ్వర కాలనీ జెనరలన బాడీ సమావేశంలో ఏ సమస్య ఉన్నా నేరుగా నన్ను సంప్రదించాలని, నేను పూర్తిగా సహకారం అందజేస్తానని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ కస్తూరి నరేందర్ ముదిరాజ్, తలారి మల్లేష్ ముదిరాజ్, జితేందర్, ఆల్ కాలనీస్ ఫెడ్రేషన్ అధ్యక్షులు వంశీ, కోశాధికారి రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.

## డబ్బులు లాక్కున్న వ్యక్తి అరెస్టు

**అత్తాపూర్ సెప్టెంబరు19 ,ప్రభాతవార్త :** పోలీసులకు డబ్బులు ఇస్తేనే సెల్‌ఫోన్లు ఇస్తారని ఓ వ్యక్తి నుండి రూ. 2వేలు కొట్టేసిన వ్యక్తిని అత్తాపూర్ పోలీసులు అరెస్టు చేశారు. సిఐ నాగేశ్వర్ రావు వివరాల ప్రకారం...అత్తాపూర్ పరిధిలోని ఎంఎం పహాడిలో నజీర్ షేటర్ వద్ద స్నేహితులతో కలిసి లూడో గేమ్ అడుతుండగా పోలీసులు వచ్చి ఫోన్లు లాక్కొని వెళ్లారని నిందితుడు షేక్ సమీర్ ఫిర్యాదుదారుడు మహమ్మద్ మీర్ వద్దకు వచ్చి చెప్పాడు.అయితే పోలీసులకు 2వేల రూపాయలు ఇస్తే ఫోన్లు ఇస్తారని డబ్బులు ఇవ్వమని కోరగా మహమ్మద్ మీర్ లేవని నిరాకరించాడు.దింతో నిందితుడు అతని జెబుల్లో నుండి బలవంతంగా 2వేల రూపాయలును కొట్టేయడమే కాకుండా ఎవ్వరికైనా చెప్పితే తీవ్ర పరిణామాలు ఉంటాయని బెదిరింపులకు పాల్పడినట్లు తెలిపారు.బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని నిందితుడిని శుక్రవారం అదుపులోకి తీసుకొని రిమాండ్ తరలించినట్లు తెలిపారు.

### దసరాకి ముందే మున్సిపల్ కార్మికులకు వేతనాలు చెల్లించాలి : శ్రీనివాస్



మేనేజర్‌కి వినతిపత్రం పాలభిందెల శ్రీనివాస్

**నిజాంపేట్, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త**
రాష్ట్రంలో 2వ పీఆర్సీ అమలు చేయుట లేదని, దసరా పండుగను ఉద్దేశించి తాత్కాలిక భృతి రూ. 6000 చెల్లించాలని ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పాలభిందెల శ్రీనివాస్ పేర్కొన్నారు. శుక్రవారం తెలంగాణ రాష్ట్రములో పెద్ద పండుగ బతుకమ్మ, దసరా కనుక ప్రతి నెలలా కాకుండా తొందరగా వేతనాలు ఇవ్వాలని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేనేజర్‌కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పాలభిందెల శ్రీనివాస్ పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణాలో బతుకమ్మ, దసరా పండుగలకు ప్రాధాన్యత ఉందని కనుక మున్సిపాలిటీలో పని చేసే పర్మినెంట్, ఔటసోర్సింగ్ కాంట్రాక్టు కార్మికులందరికి 26వ తేదీలోపు వేతనాలు చెల్లించాలని వారు కోరారు. అదే విధంగా మున్సిపల్ కార్మికులకు ఇవ్వాల్సిన బట్టలు, నూనె డబ్బలు, సబ్బులు, ఇతర పనిముట్లు ఇవ్వాలని వారు కోరారు. శానిటేషన్ విభాగంలో ఖాళీ పోస్టులను భర్తీ చేయాలనీ, మలేరియా రంగంలో ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం భర్తీ చేయవలసిందిగా మనవి చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆశియాదయ్య, పొన్నికంటి దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

## నిత్యావసర సరుకుల పంపిణీ



నిత్యావసర సరుకుల పంపిణీ చేస్తున్న సంస్థ సభ్యులు

**నిజాంపేట్, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త**
నిజాంపేట్ కార్పొరేషన్‌లో వరుస వర్షాలతో పని లేని దినసరి కూలీలకు అండగా ఉండాలని భారత ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా శుక్రవారం లేబర్ అడ్డా కూలీలకు నిత్యవసర సరుకులు, పండ్లను కారుణ్య వెల్ఫేర్ స్వచ్ఛంద సేవ సంస్థ పంపిణీ చేసింది.బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి, కారుణ్య స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ దాసి నాగరాజు అడ్డా కూలీలను ఉద్దేశించి మాట్లాడుతూ కూలీలందరూ కలిసికట్టుగా ఉండి పనిచేయాలని, ఎవరికి ఎలాంటి ఆపద వచ్చినా ఒకరికి ఒకరు కలిసిమెలిసి తోడుగా ఉండి ఆపదలో నిలబడాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో లేబర్ అడ్డ కూలీలు వారి వారి యొక్క సమస్యలను డాక్టర్ దాసి నాగరాజుకి విన్నవించారు. ఆ సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా అడ్డా వర్కర్స్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులుగా ఎన్నికైన హాసన్‌కు డాక్టర్ దాసి నాగరాజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు దాసి ఝాన్సీ రాణి, కారుణ్య వెల్ఫేర్ సొసైటీ ప్రతినిధులు కిరణ్, కమలాకర్, భవాని, సునీత, కార్యాలయ సిబ్బంది, అడ్డా కూలీలు తదితరులు పాల్గొన్నారు.

### శరన్నవరాత్రి ఉత్సవాలకు శ్రీశైలం గౌడ్‌కు ఆహ్వానం



**పేట్ బషీరాబాద్, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త**
సూరారం శ్రీ కట్టమైసమ్మ, శ్రీ రేణుక ఎల్లమ్మ దేవస్థానం సభ్యులు శుక్రవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్‌లో మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ని కలిసారు. ఈ సందర్భంగా విజయదశమి శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని తమ ఆధ్వర్యంలో నిర్వహించే ఉత్సవాలకు ముఖ్య అతిథిగా విచ్చేయాలని కూన శ్రీశైలం గౌడ్‌ని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు శశాంక్, ఈవో కృష్ణమాచార్యులు, మాజీ కౌన్సిలర్ జయరాం, ఆరిఫ్, కే శంకర్, గంగారం, శ్రీనివాస్, జహంగీర్ పాల్గొన్నారు.

## ముంపునకు ఎమ్మెల్యే, కార్పొరేటర్‌లే బాధ్యులు : మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి



స్థానికులతో మాట్లాడుతున్న యుగంధర్‌రెడ్డి

**కెపిహెచ్‌బి కాలనీ, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త**
ఇటీవల కురుస్తున్న భారీ వర్షాల కారణంగా బాలానగర్ డివిజన్‌లోని లోతట్టు ప్రాంతాలైన కల్యాణి నగర్ కాలనీ ముంపుకు గురైందని ఇలాంటి విపత్తుకు కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డిలే కారణమని ఏ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి ఆరోపించారు. గురువారం రాత్రి వర్షం కారణంగా కళ్యాణి నగర్ ముంపునకు గురైన విషయాన్ని తెలుసుకొని వెంటనే స్పందించి, కూకట్‌పల్లి నియోజకవర్గ ఇంఛార్జి, టిపిసిసి ఉపాధ్యక్షులు బండి రమేష్‌తో మాట్లాడి, ఎక్స్ వైస్ చైర్మన్ లక్ష్మయ్య సహకారంతో హైడ్రా టీంను రంగంలోకి దింపి సమస్యను పరిష్కరించేందుకు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి తన వంతు కృషి చేశారు. ఈ సందర్భంగా యుగంధర్ రెడ్డి మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే, కార్పొరేటర్‌లే కల్యాణి నగర్ కాలనీ ముంపుకు బాధ్యులని ఆరోపించారు. ఈ సమస్య ఎప్పటినుండో ఉందని, శాశ్వత పరిష్కారం కోసం ఎప్పుడు ప్రత్నించలేదని అన్నారు. కేవలం కాలనీ ఓట్ల రాజకీయం చేశారని ఎద్దేవా చేసారు. కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో అధికారుల దృష్టికి సమస్యను తీసుకొనివెళ్ళి శాశ్వత పరిష్కారం చూపిస్తామని అన్నారు. వరద నీటిని హైడ్రా టీంతో నీటిని మోటార్ సహాయంతో తోడి సమస్యను తాత్కాలికంగా పరిష్కరించిన యుగంధర్ రెడ్డికి కాలనీ వాసులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్యాణి నగర్ ప్రెసిడెంట్ వసంత్ రావు, మాజీ ప్రెసిడెంట్ మనోహర్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ నాగరాజు, మేడ్చల్ డిస్ట్రిక్ట్ ఫిషర్మన్ కమిటీ వైస్ చైర్మన్, బాలానగర్ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు ఆకుల నరేందర్, కాలకుంట్ల స్వాతి, త్రిలోచన్, శ్రీనివాస్ గౌడ్, మైనారిటీ నాయకులు ముక్తార్ అహ్మద్, ఖాదర్ కాలనీ వాసులు పాల్గొన్నారు.

## మహిళలకు చీరల పంపిణీ



మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్న మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, మాల్‌రెడ్డి రాంరెడ్డి, కొలన్ హన్మంత్‌రెడ్డి

**నిజాంపేట్, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త**
బతుకమ్మ పండుగ సందర్భంగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ నిజాంపేట, రాజీవ్ గృహకల్పలో నల్లమల్లిస్ ఆదర్శ మహిళ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ చైర్ పర్సన్ నల్లమల్లి సామ్రాజ్యలక్ష్మి (రాధ) ఆధ్వర్యంలో శుక్రవారం 1000 మంది మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కార్మిక, గనుల శాఖామంత్రి డా. గడ్డం వివేక్ వెంకటస్వామి, తెలంగాణ రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మాల్‌రెడ్డి రాంరెడ్డి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి, విశిష్ట గోల్డ్ డైమండ్ అధినేత పల బట్ల ఆనంద్‌లు పాల్గొన్నారు. అనంతరం ట్రస్ట్ ద్వారా పేద విద్యార్థికి రూ. 5000 స్కాలర్ షిప్ అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, ట్రస్ట్ సభ్యులు కే. సరిత, శ్రీదేవి, అరుణ, రాధిక, అనంతలక్ష్మి ‌ ‌ ‌ ౖ, స్రవంతి, శశికళ, పల్లా శశికళ, విజయశ్రీ, అనిత, పద్మ, సరిత, వీణ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పితాని శ్రీనివాస్, అంజాద్, లక్ష్మణ్, రజకసంగం రాష్ట్ర మహిళా అధ్యక్షులు పెదలంక నవ్య, లక్ష్మారెడ్డి, దాబా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

### తెలుగు సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకోవాలి

#### హర్యానా పూర్వ గవర్నర్ బండారు దత్తాత్రేయ



"91 వసంతాల తెలుగు సినిమా వీసీడిని ఆవిష్కరిస్తున్న బండారు దత్తాత్రేయ

**చిక్కడపల్లి సెప్టెంబర్ 19 (ప్రభాతవార్త ):** తెలుగు సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పై ఉందని హర్యానా పూర్వ గవర్నర్ బండారు దత్తాత్రేయ అన్నారు. శుక్రవారం రామ్ నగర్ లోని తన నివాసంలో సంస్కృతిరత్న డాక్టర్ కె.ధర్మ రావు తాను రచించిన "91 వసంతాల తెలుగు సినిమా వీసీడి ని ,దత్తాత్రేయ చేతులమీదుగా ఆవిష్కరింపచేసారు. ఈ సందర్భంగా దత్తాత్రేయ మాట్లాడుతూ భారతీయ సంస్కృతి, సనాతన ధర్మం వంటి వాటిని ప్రజలోకి తీలుసుకువెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. దశాబ్దాల పరిచయంతో, సంస్కృతిరత్న ధర్మారావు ఆరు దశాబ్దాల ఖండాంతర నిర్విరామ తెలుగుసాంస్కృతిక, సినీ, కళా సేవా మూర్తి," గా పేరును సంపాదించారన్నారు.

### డ్రైనేజీ వ్యవస్థ మెరుగుకు ప్రాధాన్యం : కార్పొరేటర్



**అల్వాల్, సెప్టెంబరు 19 ప్రభాతవార్త:** డ్రైనేజీ వ్యవస్థను ప్రణాళికాబద్ధంగా మెరుగు పరుస్తున్నామని మచ్చబొల్లారం కార్పొరేటర్ జితేందర్‌నాథ్ పేర్కొన్నారు. శుక్రవారం డివిజన్ పరిధిలోని తోళ్ళ ఖార్కానాలో 5లక్షలు వ్యయంతో ఏర్పాటు చేయనున్న యుజిడి పనులను కార్పొరేటర్ ప్రారం భించారు. యుజిడి ఏర్పాటు ద్వారా సంవత్సరాలు కాలంగా ఉన్న డ్రైనేజీ సమస్య నుంచి బస్తీ వాసులు బయట పడతా రని జితేందర్‌నాథ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిఇ రఘు, ఎఇ రవళి కాంగ్రెస్ నేతలు సురేందర్ రెడ్డి, శ్రీశైలం యాదవ్, సర్వేశ్ యాదవ్, కొండల్ రెడ్డి, వెంకటేష్ పాల్గొన్నారు.

### దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలకు తలసానికి ఆహ్వానం



పలు ఆలయాల అధికారులు,అర్చకులు ఆహ్వానాన్ని అందిస్తున్న దృశ్యం

**సంజీవరెడ్డి నగర్,సెప్టెంబర్ 19 ప్రభాతవార్త:** ఈ నెల 22న నుంచి ప్రారంభమైయ్యే దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలకు రావాలంటూ మాజీ మంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్‌కు పలు ఆలయాల నుండి ఆహ్వానాలు అందాయి. శుక్రవారం వెస్ట్ మారేడ్‌పల్లిలోని క్యాంప్ కార్యాలయంలో సికింద్రాబాద్ శ్రీ ఉజ్జయిని ఆలయ మహంకాళి ఈఓ మనోహర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను కలిసి ఆహ్వానాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ పండితులు ప్రసాదాలు అందజేసి వేద మంత్రాలతో ఆశీర్వచనం చేశారు. అదే విధంగా అమీర్‌పేటలోని హన్‌మాన్ దేవాలయం కనకదుర్గమ్మ దేవాలయం, శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం, పద్మారావ్ నగర్‌లోని పోల్‌బాల్ హన్‌మాన్ దేవాలయాల అధికారులు కూడా దేవీ నవరాత్రి ఉత్సవాలకు అహ్వానించారు. ఈ కార్యక్రమంలో అమీర్‌పేట మాజీ కార్పోరేటర్ నామన శేషకుమారి, పలు ఆలయాల అధికారులు నరేందర్ రెడ్డి, జయంతి, అంబుజ,మల్లికార్జునప్ప, రాంగోపాల్ పేట, అమీర్‌పేట డివిజన్ల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు హన్మంతరావ్, అత్తిలి శ్రీనివాస్ గౌడ్, సీనియర్ నాయకులు అశోక్ యాదవ్, వనం శ్రీనివాస్, సత్య నారాయణ పాల్గొన్నారు.

## మహిళల చీరకట్టుకు ప్రత్యేక స్థానం



ప్రదర్శనలో పాల్గొన్న డాక్టర్ కె. లక్ష్మి, శైలజారెడ్డి తదితరులు

**జూబ్లీహిల్స్, సెప్టెంబరు 19, ప్రభాతవార్త:**
భారతయ సంస్కృతి, సంప్రదాయాలలో మహిళల చీరకట్టుకు ప్రత్యేక స్థానం ఉందని, మన చేనేత కళలను ప్రోత్సహించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఐఎఎస్ అధికారిణి తెలంగాణ వేర్‌హౌజింగ్ కార్పొరేషన్ ఎండీ డాక్టర్ కె. లక్ష్మి అన్నారు. శ్రీనగర్‌కాలనీలోని సత్యసాయిని గమాగమంలో ఇండియన్ సిల్క్ గ్యాలరీ ఆధ్వర్యంలో చేనేత కళలను ప్రోత్సహించేందుకు మహిళలను నారిమణి-2025 పేరిట నిర్వహిస్తున్న కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను నగర మహిళా పారిశ్రామికవేత్త శైలజారెడ్డితో కలిసి ఆవిష్కరించారు. చేనేతకారుల ఉత్పత్తులకు మరింత ఆదరణ రావాలని అన్నారు. చేనేత వైపు మహిళలు దృష్టి సారించి వాటికి మరింత వైభవాన్ని తీసుకురావాలన్నారు. మహిళలకు నారిమణి పేరిట చేనేతకు దగ్గర చేసే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న ఇండియన్ సిల్క్ గ్యాలరీ నిర్వాహకులు వినయ్‌కుమార్, శ్రీనివాసరావుల కృషిని ఆమె అభినందించారు. చేనేతకారుల ప్రోత్సాహానికి మహిళలకు నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలని కోరారు. ఈ ప్రదర్శన ఈ నెల 23 వరకు అందుబాటులో ఉంటుందన్నారు.

### నూతన విద్యావిధానంలో టీ-శాట్‌ను భాగస్వామిని చేస్తాం

#### -ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్‌రెడ్డి

**జూబ్లీహిల్స్, సెప్టెంబరు 19, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం రూపొందించబోయే నూతన విద్యావిదానంలో టీ-సాట్‌ను భాగస్వామిని చేస్తామని ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి అన్నారు. జూబ్లీహిల్స్‌లోని టీ-సాట్ కార్యాలయాన్ని శుక్రవారం ఆయన సందర్శించగా, ఇక్కడ అందిస్తున్న సేవలను టీ-సాట్ సీఈవో బోదనపల్లి వేణుగోపాల్‌రెడ్డి ఆయనకు వివరించారు. అనంతరం వేం నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణాలో విద్యారంగాన్ని ప్రపంచస్థాయికి తీసుకెళ్లాలనే కృతనిశ్చయంతో ఉన్నారన్నారు.


## వార్త CLASSIFIEDS వార్త
VAARTHA CLASSIFIEDS

**CHANGE OF NAME**

★ I, POTTAGARI ANJAMMA W/o Late POTTAGARI MACHENDER, R/o 3-45/2, Akanpalle, Maheshwaram (M), R.R. Dist, T.G: 509325, Changed my Name as **POTTIGARI ANJAMMA W/o Late POTTIGARI MACHENDER.**

★ I, POTTAGARI KRISHNAVENI W/o POTTAGARI RAMESH, R/o 23-72/2/5, Street No.1, Madhura Nagar, Shamshabad, R.R. Dist, T.G: 501218, Changed my Name as **POTTIGARI KRISHNAVENI W/o POTTIGARI RAMESH.**

**LOST OF PASSPORT**

★ I, Bodapatla Arvind Raj S/o B Rajeshwar Rao, R/o Oxford Enclave, S.D. Road, Secunderabad-3. Have Lost my Passport No.: B2579525 (expired) on 19th Aug 25 on the way from my office at Tadbund to my residence at S.D. Road. If found/seen may contact: **9000 69 9000.**

**గమనిక**
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

తెలంగాణ ప్రభుత్వం
హైదరాబాద్ మహానగర పాలక సంస్థ GHMC

ప్రకటన
నిట్ నం.43/EE/D-14/GHMC/KZ/2025-26, తేది: 17.09.2024.
"టెండర్-కం-బహిరంగ వేలం నిర్వర్తించటానికి సీల్డ్ టెండర్-కం-ఓపెన్ బహిరంగ వేలం పద్ధతిపై సర్కిల్-14 గోషామహల్‌లో బేగంబజార్, ఫిష్ మార్కెట్ ఫర్ ఫిషర్‌మెన్ కమ్యూనిటీ వద్ద స్టాల్స్ లీజింగ్ కొరకు వేలం" కొరకు టెండర్ షెడ్యూల్స్ యొక్క జారీ కొరకు దరఖాస్తులకు ఆహ్వానం.
విషయం: GHMC, సర్కిల్-14, గోషామహల్-టెండర్-కం-బహిరంగ వేలం నిర్వర్తించటంచే GHMC, సర్కిల్-14, గోషామహల్‌లో ఫిషర్‌మెన్ కమ్యూనిటీ కొరకు బేగంబజార్, చేపల మార్కెట్ వద్ద దుకాణాల లీజింగ్ కొరకు వేలం.
టెండర్ షెడ్యూల్స్ యొక్క సేకరణ/జారీకు ప్రదేశం: హైదరాబాద్, అబిడ్స్, అబిడ్స్ పార్కింగ్ కాంప్లెక్స్, 4వ అంతస్తు, GHMC, సర్కిల్ నం.14, డిప్యూటీ కమిషనర్ కార్యాలయం దరఖాస్తులు జారీ యొక్క తేది: 19.09.2025 నుండి 25.09.2025 సా.4.00 గం. వరకు అన్ని పని రోజులలో కార్యాలయ వేళలలో.
టెండర్ షెడ్యూల్స్/దరఖాస్తు యొక్క దాఖలుకు చివరి తేది: 25.09.2025 సా.5.00 గం. వరకు.
టెండర్ షెడ్యూల్స్ యొక్క ఓపెనింగ్ & క్వాలిటీ మరియు బహిరంగ వేలానికి తేదీ/సమయం/ప్రదేశం: 26.09.2025 ఉ.11.00 గం. ఆప్షై 25 దుకాణాలు కొరకు (అనగా 13 నం. స్టాల్ నుండి 37కు మొదటి (అంతస్తు) మరియు 27.09.2025 ఉ.11.00 గం. ఆప్షై. 25 దుకాణాల కొరకు (అనగా దుకాణం నం.38 నుండి 62కు మొదటి అంతస్తు) పూర్తయ్యేంత వరకు & మర్నాటి పని రోజు సా.5.00 గం. వరకు కొనసాగింపు.
డిప్యూటీ కమిషనర్, సర్కిల్ నం.14, GHMC, 4వ అంతస్తు, GHMC, అబిడ్స్ పార్కింగ్ కాంప్లెక్స్, అబిడ్స్, హైదరాబాద్ కార్యాలయం వద్ద.
దరఖాస్తు యొక్క ధర: (నాన్ రిఫండబుల్) HYD, GHMC కమిషనర్ పేరిట DD: రూ.100/- GST వర్తింపు: రూ.18/-, దరఖాస్తుతో బయానా: టెండర్ షెడ్యూల్ ప్రకారం.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డివిజన్ నం.14, GHMC
DIPR.No.8332-PP/CL/Advt/1/2025-26, తేది: 19.09.2025

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL - CUM -IV JUDICIAL MAGISTRATE OF FIRST CLASS COURT JUDGE MEDCHAL - MALKAJGIRI DISTRICT, AT: L.B. NAGAR
O.S.NO. 1140 OF 2025
BETWEEN:-
**Smt. Onteddu Rani and others, ...Plaintiffs**
And
**1. The Assistant Engineer,** Office:- Electricity Board, Medipelly Village, Ghatkesar, Medchal - Malkajgiri District, Telangana State.
**2. The Tehsildar,** MRO, Medipelly, Medchal -Malkajgiri District.
**3. All Concerned**
**...Defendants**
To
**All Concerned**
Please take notice that the above suit is filed for Declaration for Declaring as the Legal Heirs and the same stands posted on **13-10-2025,** for appearance in the said court at **10.30 A.M.** Otherwise the matter will be heard and decided in your absence.
(BY ORDER OF THE COURT)
Sd/- G.MALLA REDDY (1050/2000)
SMT. SHOBHA RANI
ADVOCATES
R/O H.NO. 2-3-339, SAI NAGAR, ROAD NO.4, NAGOLE, HYD-68
CELL: 9849436476

## వేద పాఠశాలలు దేశ సాంస్కృతికి ప్రతిబింబం



రాంచందర్ రావును సత్కరిస్తున్న వేదపాఠశాల ప్రతినిధులు.

**హయత్ నగర్, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త:** వేదవిద్య పిల్లలలో జ్ఞానం మాత్రమే కాకుండా ధర్మబద్ధత, దేశభక్తి, సాంస్కృతిక విలువలను పెంపొంది స్తుందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు అన్నారు. పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీ పరిధి కుంట్లూరు లోని శ్రీ వేదవ్యాస పాఠశాల ట్రస్ట్ ను ఆయన శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వేదవిద్య సమాజానికి నైతిక బలమని దేశానికి సాంస్కృతిక గర్వమని, విద్యార్థుల దేశభక్తికి దారిదీపం అవుతుందన్నారు. భారతదేశం గొప్ప దేశంగా ఎదగడంలో వేద సంపద ప్రధాన కారణమని... నలందా, తక్షశిల వంటి విశ్వవిద్యాలయాల కాలంలో వేద సంపద దేశాభివృద్ధికి కేంద్రంగా నిలిచిందన్నారు. వాటిని మరచిపోతున్న తరుణంలో.. వేద పాఠశాలల్లో విద్యార్థులను దేశ సంస్కృతికి ప్రతిబింబంగా, దేశ పరిరక్షణలో కీలక పాత్ర పోషించేలా తీర్చి దిద్దడం గొప్ప విషయమన్నారు. కార్యక్రమంలో ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్వీవీఎస్ ప్రభాకర్, పార్టీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పోరెడ్డి అర్జున్ రెడ్డి పాల్గొన్నారు.

## ప్రజా సేవే మా ధ్యేయం : ఈటల రాజేందర్



**నేరెడ్ మెట్, సెప్టెంబర్ 19 (ప్రభాతవార్త):** ప్రజల ఆరోగ్య సంరక్షణకు ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు ఎంతో దోహద పడతాయాని మల్కాజ్గిరి బిజెపి ఎంపీ ఈటెల రాజేందర్ పేర్కొన్నారు. శుక్రవారం బి జె పి మేడ్చల్ అర్బన్ జిల్లా ఆధ్వర్యంలో సైనిక్‌పురి అంబేద్కర్ కాలనీ కమ్యూనిటీ హాల్‌లో ఉచిత రక్తదాన శిబిరం, కంటి చికిత్స, దంత చికిత్స కార్యక్రమం సంధిల్ల రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రజలకు సేవ చేయడం తమ రాజకీయ జీవితంలో ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. పజల ఆరోగ్యం కాపాడడంలో ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు ఎంతో ఉపయుక్తం. మల్కాజిగిరి పార్లమెంటు పరిధిలో సెప్టెంబర్ 17 నుండి పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం అని అన్నారు. రక్తదానం ప్రాణాలను కాపాడే మహత్తర సేవ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో నేరేడ్మెట్ కార్పొరేటర్ కొత్తపల్లి మీనా ఉపేందర్ రెడ్డి, కార్పొరేటర్లు రాజలక్ష్మి, సునీత యాదవ్‌తో కలిసి పాల్గొన్నారు. ప్రజలు అధిక సంఖ్యలో హాజరై రక్తదానం చేయడంతో పాటు ఉచితంగా అందించిన కంటి, దంత వైద్య సేవలను వినియోగించుకున్నారు. జిల్లా అధ్యక్షుడు మల్లా రెడ్డి, గీతా మూర్తి, బీజేవైఎం మాజీ అధ్యక్షుడు భాను ప్రకాష్, సీనియర్ నాయకుడు ఆర్కే శ్రీను, కొత్తపల్లి ఉపేందర్ రెడ్డి, గోపు రమణారెడ్డి, పరాస్ జైన్, శ్యామ్, ఉడత నవీన్, దినేష్, అకారం సాయి, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

## దుర్గానగర్ ,దొడ్లబస్తీలో కార్పొరేటర్ పర్యటన



**మల్కాజిగిరి సెప్టెంబర్ 19 (ప్రభాతవార్త):** ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని దుర్గానగర్ ,దొడ్లబస్తీలో గురువారం రాత్రి కురిసిన వర్షానికి జలమయమైన ప్రాంతాలలో కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్, ఈ ఈ లక్ష్మణ్ ,డిఈ లౌక్య ,ఏఈ సత్యలక్ష్మీ అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికులు రోడ్లు, డ్రైనేజీ, సమస్య పరిష్కరించాలని కోరారు. వర్షం వచ్చినప్పుడు తీవ్ర ఇబ్బందులు అవు తున్నాయని తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రెసిడెంట్ సత్యమూర్తి, బాబు, సత్యనారాయణ, రత్న భూషణ రావు, కిషోర్, రామకృష్ణ, చారి, రాజు, శ్రీనివాస్, పాల్గొన్నారు.

## వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన కార్పొరేటర్ శ్రవణ్



**మల్కాజిగిరి సెప్టెంబర్ 19 (ప్రభాతవార్త):** మల్కాజ్గిరి డివిజన్ కార్పొరేటర్ శ్రవణ్ అధికారులతో కలిసి మల్కాజ్గిరి డివిజన్ లో వరద ప్రభావాన్ని పరిశీలించారు. గత రెండు రోజులుగా భారీ వర్షాల వల్ల చేరుకున్న చెత్త వల్ల మళ్ళీ ఇబ్బందులు తేలేత్తకుండా ముందస్తు చెర్యగా చెత్తను తీయించారు.. కొంత మంది నాలాలలో పరుపులు, దిండ్లు, చాపలు వెయ్యడం ద్వారా ఇబ్బందులు వస్తున్నయని అధికారులు అన్నారు. బండ చెరువు నీటిని ముందస్తు సమాచారం లేకుండా వదలడం పై శ్రవణ్ అధికార్లను నీలాదీశారు. భారీ వర్షాలలో నగరం మునిగిపోయినా చిన్న చిన్న ఇబ్బందులు మినహా ఎక్కడా పెద్ద మొత్తం లో నీరు నిలువలేదన్నారు. ఈ కార్యక్రమం లో బిబీలీడి. ఈ మహేష్, ఏ. ఈ మహేష్, హైడ్రా సూపెర్వైసోర్ శ్రీనివాస్, రమేష్ వీరేష్, బిపిన్, మహేష్ ముదిరాజ్ పాల్గొన్నారు.

## తట్టి అన్నారంలో డిగ్రీ కళాశాల విద్యార్థినిల శ్రమదానం

**హయత్ నగర్, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త:** పెద్ద అంబర్ పేట మున్సిపాలిటీ తట్టి అన్నారం గ్రామంలో బేగంపేట ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ 4 విద్యార్థినిలు శ్రమదానం నిర్వహించారు. వారం పాటు కొనసాగనున్న శీతాకాల శిబిరంలో భాగంగా విద్యార్థినిలు శుక్ర వారం గ్రామంలో పిచ్చి మొక్కలను తొలగించడంతో పాటు జల సంరక్షణపై ఖిసుజలాం సుఫలంఖి నినాదంతో గోడలపై ప్రజల కు అవగాహన కలిగేలా పెయింటింగ్ వేశారు. అనంతరం ప్రజల జీవన విధానం, స్థితిగతులపై సర్వే నిర్వహించారు. కార్యక్ర మంలో ఎన్ఎస్ఎస్ ఛైర్పర్సన్ డా.ఎన్. పద్మా వతి, మాజీ కౌన్సిలర్ దేవిడి గీత వేణుగోపాల్ రెడ్డి, ప్రోగ్రాం ఆఫీసర్ డా.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



గోడపై పెయింటింగ్ వేస్తున్న విద్యార్థినిలు

## పెరుగుతున్న రోగులకు తగిన వసతులు కల్పిస్తాం : ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి



ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో వసతుల గురించి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

**వనస్థలిపురం సెప్టెంబర్19, ప్రభాతవార్త :** వనస్థలిపురం ఏరియా హాస్పిటల్ ను ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ఇట్టి హాస్పిటల్ కు చుట్టుపక్కల గ్రామంలో నుంచి కాకుండా ఇతర జిల్లాల నుంచి వైద్యం కోసం ప్రతిరోజు దాదాపు 1300 నుంచి 1500 మంది రావడం జరుగుతుంది అని అన్నారు. లోపల ఓ.పీ.దగ్గర పెద్దఎత్తున ప్రజలు లైన్లో నిల్చుండడం జరుగుతున్న నేపథ్యంలో అట్టి హాస్పిటల్ సరిపోవడం లేదని అన్నారు. దానిలో భాగంగా అట్టి హాస్పిటల్ లోపల ఉన్న ఫార్మసీ మరియు రక్తపరీక్ష కేంద్రం హాస్పిటల్ పరిసరాల్లో వాటికోసం నూతన నిర్మాణం కోసం పనులు చేపట్టడం జరుగుతుంది అని అన్నారు. అతి త్వరలోనే ఇట్టి పనులు పూర్తి కావడం జరుగుతుంది అని అన్నారు. అట్టి పనులు పూర్తి అయితే ఫార్మసీ మరియు రక్తపరీక్ష కేంద్రం అందులోకి తరలించడం జరుగుతుంది అని అన్నారు. దాంతో కొంతమేర ప్రజల తాకిడి తగ్గుతుంది అని అన్నారు. అలాగే గత కరోన సమయంలో ఇట్టి హాస్పిటల్ నందు అప్పట్లో రెండు షేడ్స్ కూడా నిర్మించడం జరిగింది అని గుర్తు చేశారు. ఇట్టి కార్యక్రమంలో వనస్థలిపురం మాజీ కార్పొరేటర్ జిట్టా రాజశేఖర్ రెడ్డి, డివిజన్ భారస అధ్యక్షులు చింతల రవికుమార్, ఎల్.బి.నగర్ నియోజకవర్గ భారస పార్టీ యూత్ అధ్యక్షులు రవి ముదిరాజ్, ముద్దగోని సుమన్ గౌడ్, శ్రీనాద్, సూపరిడెంట్లు కృష్ణ, నాగేందర్, ఆర్.ఎం.ఓ.రాజ్ కుమార్ పాల్గొన్నారు.

## ఎన్ఆర్ఎస్‌సి పర్యటనతో క్లౌడ్ టెక్నాలజీపై అధ్యాపకులకు అవగాహన



**నేరెడ్ మెట్, సెప్టెంబర్ 19 (ప్రభాతవార్త):** క్లౌడ్ టెక్నాలజీని వాస్తవ ప్రపంచ అనువర్తనాలతో అనుసంధానించే అరుదైన అనుభవాన్ని అధ్యాపకులు పొందారు. ఏఐసిటిఇ-అటల్ స్పాన్సర్ చేసిన"అన్‌లాకింగ్ క్లౌడ్ పొటెన్షియల్ - బ్రిడ్జింగ్ థియరీ అండ్ ప్రాక్టీస్ ఫర్ ఎడ్యుకేటర్స్" ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌లో భాగంగా శుక్రవారం పాల్గొన్న వారిని హైదరాబాద్‌లోని ఇస్రో జాతీయ రిమోట్ సెన్సింగ్ కేంద్రం (ఎన్ఆర్ఎస్‌సి)కు తీసుకెళ్లారు. ఈ సందర్శనలో నిపుణులు వ్యవసాయం, పట్టణాభివృద్ధి, విపత్తు పర్యవేక్షణలో రిమోట్ సెన్సింగ్ వినియోగాన్ని వివరించారు. విస్తారమైన డేటా సెట్‌లను వర్చువలైజేషన్, స్కేలబుల్ క్లౌడ్ నిల్వ సదుపాయాల ద్వారా ఎలా నిర్వహిస్తారో ప్రదర్శించారు. ఓపెన్ డేటా పోర్టల్‌లు, సహకార అవకాశాలపై అవగాహన కలిగించగా, క్లౌడ్ కంప్యూటింగ్, కృత్రిమ మేధస్సు, జియోసైన్సెస్‌లను కలిపిన అంతరశాఖ పరిశోధనపై అధ్యాపకులు కొత్త దృక్పథాన్ని పొందారు. పెద్దస్థాయి జాతీయ ప్రాజెక్టుల్లో క్లౌడ్ టెక్నాలజీ ప్రాముఖ్యతను రుజువు చేయడంలో ఈ పర్యటన కీలకంగా నిలిచింది. మధ్యాహ్నం అనంతరం జరిగిన సెషన్-9లో బ్లూక్లౌడ్ సాఫ్ట్‌టెక్ సొల్యూషన్స్ లిమిటెడ్ సెక్యూరిటీ ఆపరేషన్స్ సెంటర్ మేనేజర్ సునీల్ కుమార్ ప్రసంగించారు. డేటా రక్షణలో ఎన్క్రిప్షన్ ప్రాముఖ్యత, బహుళ కారకాల ధృవీకరణ, యాక్సెస్ నియంత్రణలపై దృష్టి సారిస్తూ, డేటా ఉల్లంఘన, విక్రేత ఆధీనత వంటి సవాళ్లను వివరించారు. సురక్షితమైన క్లౌడ్ నిర్మాణం, సేవాస్థాయి ఒప్పందాలు, భాగస్వామ్య బాధ్యత నమూనాలు తప్పనిసరి అని సూచించారు. రోజు చివర్లో నిర్వహించిన ప్రాక్టికల్ సెషన్‌లో పాల్గొనేవారు క్లౌడ్ ఆధారిత సాధనాలతో ప్రయోగాలు చేసి, రియల్ టైమ్ అనువర్తనాల ద్వారా తమ అభ్యాసాన్ని బలోపేతం చేసుకున్నారు.

## దేవి శరన్నవరాత్రి ఉత్సవాలకు ముస్తాబైన విజయ దుర్గ మాత దేవాలయం



శ్రీ విజయ దుర్గ మాత దేవాలయం



శ్రీ విజయ దుర్గ మాత

**సైదాబాద్, సెప్టెంబరు 19 ప్రభాతవార్త:** సైదాబాద్‌లోని శ్రీ విజయ దుర్గ మాత దేవాలయం దేవి శరన్నవరాత్రి ఉత్సవాలకు ముస్తాబవుతుంది. ఈ నెల 22వ తేది నుండి అక్టోబరు 2వ తేది వరకు శరన్నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ఉత్సవాలలో భాగంగా ఈ నెల 22వ తేది సోమవారం అమ్మవారు శ్రీ స్వర్ణకవచ దుర్గాదేవి అలంకారంలో, 23వ తేది మంగళవారం శ్రీ బాల త్రిపుర సుందరిదేవి అలంకారంలో, 24వ తేది బుధవారం శ్రీ గాయత్రి దేవి అలంకారంలో, 25వ తేది గురువారం శ్రీ అన్నపూర్ణాదేవి అలంకారంలో, 26వ తేది శుక్రవారం శ్రీ లలిత త్రిపుర సుందరిదేవి అలంకారంలో, 27వ తేది శనివారం శ్రీ మహాలక్ష్మి దేవి అలంకారంలో, 28వ తేది ఆదివారంశ్రీ మహా చండీదేవి అలంకారంలో, 29వ తేది సోమవారం శ్రీ మహా సరస్వతి దేవి అలంకారంలో, 30వ తేది మంగళవారం శ్రీ దుర్గాదేవి అలంకారంలో, అక్టోబరు ఒకటో తేది బుధవారం శ్రీ మహిషాసుర మర్దిని దేవి అలంకారంలో, అక్టోబరు 2వ తేది గురువారం శ్రీ విజయదుర్గాదేవి అలంకారంలో భక్తులకు దర్శనమివ్వనున్నారు. ఈ నెల 25వ తేది గురువారం మధ్యాహ్నం అన్నప్రసాదం పంపిణీ, అక్టోబరు ఒకటో తేదిన ఉదయం 8 గంటలకు విశేష చండీ హోమం నిర్వహించనున్నారు. రాత్రి 7.30కు పూర్ణాహుతి, మంగళహారతి, మంత్రిపుష్ప మహదాశీర్వచనం, పండిత సన్మానాన్ని దేవాలయ అర్చకులు సాయి ప్రణవ్ శర్మ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుంది. దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను దేవాలయ అర్చకులు సుద్దాల లక్ష్మీ నర్సింహారావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించనున్నట్లు దేవాలయ కమిటి చైర్మన్ డాక్టర్ మిర్యాల అశోక్ కుమార్, మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి స్వర్ణలత రెడ్డి, ఉత్సవ కమిటి చైర్మన్ ముద్రకోల హరిదేశాయ్, కమిటి సభ్యులు బద్ధం సమరసింహారెడ్డి, అల్లి శ్రవణ్ కుమార్, బీసారళ రవిశంకర్, యాదగిరి గౌడ్, సునీల్‌రెడ్డిలు తెలిపారు. అక్టోబరు 2వ తేది గురువారం విజయదశమి నాడు ఉదయం సైదాబాద్ పురవీదులలో పల్లకిపై అమ్మవారి ఉత్సవ మూర్తి ఊరేగింపు ఉంటుందని వారు పేర్కొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించి అమ్మవారి కృపకు పాత్రులు కావాలని వారు కోరారు.

## కాంగ్రెస్ పాలనలో విద్యా వ్యవస్థ నిర్లక్ష్యం : మాజీ విద్యాశాఖ మంత్రి సబితారెడ్డి



నాదరగుల్ ప్రభుత్వ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన సబితా ఇంద్రారెడ్డి

**సరూర్‌నగర్, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త:** కాంగ్రెస్ పాలనలో విద్యా వ్యవస్థ నిర్లక్ష్యానికి గురవుతున్నదని మాజీ విద్యాశాఖ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పి.సబితా ఇంద్రారెడ్డి ఆరోపించారు. శుక్రవారం ఆమె నియోజకవర్గంలోని బాలాపూర్ మండలం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని నాదర్‌గుల్ ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థుల మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి సన్నబియ్యం కాకుండా దొడ్డు బియ్యంతో భోజనం పెడుతూ ప్రభుత్వం విద్యార్థులను మోసం చేస్తున్నదని విమర్శించారు. అబద్ధాలతో రేవంత్ సర్కార్ పాలన సాగిస్తున్నదని ఆమె ధ్వజమెత్తారు. మధ్యాహ్న భోజన పథకానికి సంబంధించిన బిల్లులు ఇవ్వకపోవడంతో తమ స్వంత డబ్బులతో విద్యార్థులకు భోజనం పెడుతున్నామని నిర్వాహకులు సబితారెడ్డి దృష్టికి తెచ్చారు. దీంతో ప్రభుత్వ తీరుపై ఆమె తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లు తెరిచి విద్యా వ్యవస్థపై దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. కాగా పాఠశాలలో నీరు నిల్వ ఉండడాన్ని గమనించిన ఆమె తగిన చర్యలు తీసుకొని విద్యార్థులకు, ఉపాధ్యాయులకు ఇబ్బందులు లేకుండా చూడాలని బడంగ్‌పేట్ కార్పొరేషన్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి కృష్ణయ్య, అమర్‌నాథ్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులతో పాటు నాదర్‌గుల్ మాజీ కౌన్సిలర్ ఇంద్రపల్లి యాదగిరి, కోటగిరి జంగయ్య, అల్మాస్‌గూడ మాజీ కార్పొరేటర్ ఏనుగు రాంరెడ్డి, బోయపల్లి శేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గాంధీజీ విగ్రహావిష్కరణ



ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గాంధీజీ విగ్రహాన్ని అవిష్కరిస్తున్న ఉన్నత విద్యామండలి ఛైర్మన్ జి.బాలకృష్ణారెడ్డి తదితరులు

**ఉప్పల్, సెప్టెంబరు 19 ప్రభాతవార్త :** ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవార్ణం మహాత్మ గాంధీజీ విగ్రహాన్ని అవిష్కరించారు. గాంధీ జ్ఞాన్ ప్రతిష్టాన్, గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ, ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల సంయుక్తంగా నిర్వహించిన గాంధీజీ దార్శనికత, సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు అనే జాతీయ కార్యశాల నిర్వహించారు. ఈ సందర్భంగా ఉస్మానియా విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ఆచార్య డా.కుమార్ మొలుగరం చేతుల మీదుగా విగ్రహావిష్కరణ నిర్వహించారు. జాతీయ కార్యశాలను తెలంగాణ ఉన్నత విద్యా మండలి వైస్ ఛైర్మన్ ఆచార్య ఇటికాల పురుషోత్తం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ ఛైర్మన్ డా.గున్న రాజేందర్ రెడ్డి, గాంధీ విజ్ఞాన కేంద్రాల సమన్వయ కర్త డా.గాంధారి ప్రభాకర్ పాల్గొన్నారు. అదే విధంగా ఆర్య వైశ్య కమీషన్ ఛైర్మన్ కాల్వ సుజాత, గాంధీ నేచురోపతి వైద్య కళాశాల ప్రిన్సిపాల్ ఎంవి మల్లికార్జున్, డా.ఎం.మహేశ్వర్ ఎన్ఐఎన్, జె.ఎన్.టి.యు ఆచార్య బి.క్రాంతి కుమార్, ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి, డా.నాగసూరి వేణుగోపాల్, సెట్విన్ ఎండి డా.కె.వేణుగోపాల్ , డా.బి.నాగేశ్వర్ రావు కాలుష్య నియంత్రణ మండలి, ఆచార్య డా.బ్యాస మోహరానా టిస్ హైదరాబాదు కేంద్రం, ఆచార్య ఇ.విద్యాసాగర్ ఉస్మానియా నుంచి విచ్చేసి ప్రసంగించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.విజయ్ కుమార్, కార్యశాల సంచాలకులు ఎన్ఎస్ఎస్ పిఒ జల్దా విశ్వనాదజ్ కుమార్, నిర్వాహక కమిటీ కార్యదర్శి వైస్ ప్రిన్సిపాల్ డా.ఎ.రవిప్రసాద్, పలువురు విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బాలాపూర్ వైకుంఠధామం అసంపూర్తి పనులు పూర్తి చేయండి : పారిజాత



బాలాపూర్‌లో వైకుంఠ ధామాన్ని పరిశీలిస్తున్న మాజీ మేయర్ పారిజాత: పక్కన మాజీ కార్పొరేటర్ వంగేటి ప్రభాకర్‌రెడ్డి, డిఇఇ వెంకన్న

**సరూర్‌నగర్, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త:** బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని బాలాపూర్ వైకుంత ధామంలో అసంపూర్తి పనులను పూర్తి చేయాలని మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి కార్పొరేషన్ అధికారులకు సూచించారు. శుక్రవారం ఆమె గ్రామ వైకుంఠ ధామాన్ని కార్పొరేషన్ డిఇఇ వెంకన్న, ఎఇఇ హరీష్, స్థానిక మాజీ కార్పొరేటర్ వంగేటి ప్రభాకర్‌రెడ్డి, హైదరాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పన్నాల రాజేందర్‌రెడ్డి, బాలాపూర్ సీనియర్ నాయకుడు ఎర్ర జైహింద్ తదితరులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె గత కౌన్సిల్‌లో జరిగిన తీర్మాణాలకు సంబంధించిన వైకుంఠధామం అభివృద్ధి పనులను పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ తీర్మాణాల మేరకు ఇంకా జరగాల్సిన సిసి పనులను పూర్తి చేయించాలని అదే విధంగా గేటును ఏర్పాటు చేసి పరిశుభ్రత పనులు జరపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇక్కె శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాలలో ఘనంగా బతుకమ్మ వేడుకలు



బతుకమ్మలతో అధ్యాపకులు, విద్యార్థులు.

**హయత్ నగర్, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త:** హయత్ నగర్ లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం బతుకమ్మ పండుగను ఉత్సాహంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డా. సురేష్ బాబు మాట్లాడుతూ... తెలంగాణ సాంస్కృతి, సంప్రదాయలకు ప్రతీకగా, ప్రకృతి పూలతో బతుకమ్మ పండుగను జరుపుకుంటామన్నారు. అనంతరం విద్యార్థినిలు తయారు చేసిన ఉత్తమ బతుకమ్మలకు బహుమతులను ప్రధానం చేశారు. కళాశాల సాంస్కృతిక విభాగం కోఆర్డినేటర్ డా.అపర్ణ చతుర్వేది ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాస్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ శ్రీమతి ఇందిర, అధ్యాపకులు పాల్గొన్నారు.

## సంగీతంతో మనసు ఆహ్లాద భరితం : పివిపి ఆంజనీ కుమారి



పివిపి ఆంజనీ కుమారిని సన్మానిస్తున్న నిర్వాహకులు తదితరులు

**మలక్ పేట ,సెప్టెంబర్ 19, ప్రభాతవార్త:** సంగీతంతో మనసు ఆహ్లాదభరితంగా ఉంటుందని తెలంగాణ రాష్ట్ర సిఎస్సి కోర్టు సూపరింటెండెంట్ పివిపి ఆంజనీ కుమారి పేర్కొన్నారు. నగరంలో జరిగిన వావ్ మ్యూజిక్ కార్యక్రమానికి అంజనీ కుమారి, గుర్రపు విజయ్ కుమార్ లు గౌరవ అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలు వసుధైక కుటుంబానికి శ్రీకారం చుడుతాయన్నారు. వావ్ మ్యూజిక్స్ సంస్థ నిర్వాహకులు పీ.వీ లక్ష్మీ గాయని, గాయకులతో మమేకమై ప్రేక్షకులు, గాయకు హృదయాలలో ప్రత్యేకమైన స్థానాన్ని ఏర్పరుచుకున్నారని పేర్కొన్నారు. ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా నూతన ఒరవడిని సృష్టిస్తున్నారని తెలిపారు. నిర్వాహకులు పీవీ లక్ష్మీ మాట్లాడుతూ గొప్ప సంకల్పం, ఆశయంతో ఈ సంస్థను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గాయకులు సుబ్బరామన్, రవి చంద్ర, ప్రకాష్, రవి, పద్మ, సిరి, భాగ్యలక్ష్మీ, సావిత్రి, జ్యోతి, ఆనంది తదితరులు తమ గాత్ర మాధుర్యంతో అందరినీ అలరించారు.

## 22 నుంచి హరి హర క్షేత్రంలో శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు : చైర్మన్ సూగురు రమేష్

**మలక్ పేట ,సెప్టెంబర్ 19, ప్రభాతవార్త:** మలక్ పేట పల్టాన్ లోని శ్రీ హరిహర క్షేత్రం శ్రీ మైసమ్మ దేవాలయంలో శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలను ఈనెల 22వ తేదీ నుంచి అక్టోబర్ 2వ తేదీ వరకు వైభవంగా నిర్వహించనున్నట్లు దేవాలయం చైర్మన్ సూగురు రమేష్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 22 సోమవారం శ్రీ బాలా త్రిపుర సుందరి అలంకారం, 23వ తేదీ మంగళవారం శ్రీ గాయత్రి దేవి అలంకారం, 24వ తేదీ బుధవారం శ్రీ అన్నపూర్ణాదేవి అలంకారం, 25వ తేదీ గురువారం శ్రీ కాత్యాయని దేవి అలంకారం, 26వ తేదీ శుక్రవారం శ్రీ మహాలక్ష్మి దేవి అలంకారం, 27వ తేదీ శనివారం శ్రీ లలిత త్రిపుర సుందరి అలంకారం, 28వ తేదీ ఆదివారం శ్రీ మహా చండీ దేవి అలంకారం, 29వ తేదీ సోమవారం శ్రీ సరస్వతి దేవి అలంకారం, 30వ తేదీ మంగళవారం శ్రీ దుర్గా దేవి అలంకారం, అక్టోబర్ 1వ తేదీ బుధవారం శ్రీ మహిషాసుర మర్దిని అలంకారం, రెండో తేదీ గురువారం విజయదశమి పండుగ సందర్భంగా శమీ పూజ తదితర ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించనునట్లు వివరించారు. అదేవిధంగా ఈనెల 28వ తేదీ ఆదివారం సామూహిక చండీ హోమం, 30వ తేదీ మంగళవారం సద్దుల బతుకమ్మ సాయంత్రం 7 గంటలకు సహస్రనామార్చన తదితర పూజా కార్యక్రమాలను నిర్వహించినట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ మార్తాండ రావు, ఆలయ అర్చకులు మంగళగిరి శ్రీనివాసచార్యులు, కాసుల చంద్రశేఖర శర్మ, సభ్యులు సరాపు శ్రీహరి, రేణు అగర్వాల్, పారిజాత రెడ్డి, వనం సత్యేందర్, శెట్టి విజయకుమార్, రొద్ద రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సరూర్ చెరువుకట్ట వద్ద అభివృద్ధి పనుల పరిశీలన



అధికారులతో మాట్లాడుతున్న కార్పొరేటర్ రాజశేఖర్‌రెడ్డి

**సైదాబాద్, సెప్టెంబరు 19 ప్రభాతవార్త:** సరూర్‌నగర్ చెరువు కట్ట వద్ద జరుగుతున్న అభివృద్దిన్ద పనులను లింగోజిగూడ డివిజన్ కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖర్‌రెడ్డి శుక్రవారం జోనల్ కమీషనర్ హేమంత్ కేశవ్ పాటిల్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ చెరువు కట్ట వద్ద అభివృద్ధి పనుల వేగంగా కొనసాగుతున్నాయని అన్నారు. చెరువు కట్టను బలోపేతం చేయడం, కొత్త వంతెన నిర్మాణం, ఎల్‌బినగర్ నుండి సరూర్‌నగర్ వరకు సివరేజ్ డ్రైన్ నిర్మాణం, బ్యూటిఫికేషన్ తదితర పనులు కొనసాగుతున్నాయని, పనులన్నింటిని త్వరితగతిన పూర్తి చేయాలని ఆయన అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ అశోక్‌రెడ్డి, ఎస్ఎన్‌డిపి ఎస్ఈ శ్రీనివాస్‌రెడ్డి, ఇఇలు మాధవిలత, కార్తిక్, నారాయణ, రమేష్ బాబు. ఎల్‌బినగర్ డిసి మల్లికార్జునరావు, సరూర్‌నగర్ డిసి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ప్రజల అందుబాటులోకి తెలంగాణ పార్క్ : పవన్



కార్యక్రమంలో మాట్లాడుతున్న పవన్ కుమార్

**ఎల్.బి.నగర్, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త:** కాలనీవాసుల అవసరాన్ని గుర్తించి తెలంగాణ పార్కును ప్రజలకు అందుబాటులోకి తీసుకు వచ్చామని కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ నాయకోటి పవన్ కుమార్ పేర్కొన్నారు. నాగేశ్వరరావు కాలనీలోని ఓపెన్ జిమ్ ను శుక్రవారం కార్పొరేటర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్స్ పార్క్‌లో ప్రజల ఆరోగ్యానికి తోడ్పడేలా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆరు కాలనీల జేఏసీ కీలకంగా ముందడుగు వేసి, సహకారం అందించిందని గుర్తుచేశారు. పార్క్ ప్రజలందరికీ ఉపయోగపడేలా అభివృద్ధి చేశామని, నేటి నుంచి ప్రజలందరికీ అందుబాటులో ఉంటుందన్నారు. పార్క్‌లో నడక మార్గాలు, చెట్ల నీడ, విశ్రాంతి కోసం కూర్చునే సౌకర్యాలు ఏర్పాటు చేశామన్నారు. పార్క్ అభివృద్ధిలో అందరూ భాగస్వామ్యం అయ్యారని, పార్క్‌ను శుభ్రంగా, సక్రమంగా వాడుకోవడం చాలా ముఖ్యం అన్నారు. ఈ పార్కు అభివృద్ధిలో సహకరించిన ఎంపీ ఈటెల రాజేందర్, ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్, జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ కు ధన్యవాదాలు తెలిపారు. వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా ప్రజలకు మొక్కలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి ఎలిమినేటి జంగారెడ్డి, వజీర్ కుమార్ గౌడ్, మంచి రాజేష్, సుందర్ నారాయణ, తిరుమల్, అక్షయ్ సింగ్ అశ్విన్ సింగ్, అంజయ్య గౌడ్, రామకృష్ణ, సుధాకర్, విజయ్ పాల్గొన్నారు.

## సెల్ టవర్ తొలగించాలని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి వినతి



రామంతాపూర్ ఇందిరానగర్‌లో సెల్ టవర్ తొలగించాలని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి విన్నవిస్తున్న కాలనీ నేతలు

**రామంతాపూర్, సెప్టెంబరు 19 ప్రభాతవార్త :** రామంతపూర్ డివిజన్ ఇందిరానగర్‌లో దక్షిణమూర్తిచారి అనే వ్యక్తి తన ఇంటి మూడో అంతస్తు పెంట్ హౌస్ అనుమతి లేకుండా నిర్మిస్తున్న సెల్ టవర్ తొలగించాలని బిఆర్ఎస్ సీనియర్ నేత గంధం నాగేశ్వర్‌రావు ఆధ్వర్యంలో పలువురు నేతలు శుక్రవారం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని కలిసి విన్నవించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పలువురు కాలనీవాసులు మాట్లాడుతూ ఇందిరానగర్‌లో అనుమతి లేకుండా సెల్ టవర్ నిర్మిస్తున్నారని, దీని వల్ల ప్రజలు రేడియషన్‌తో ఇబ్బందులు పడుతున్నారని ఫిర్యాదు చేశారు. అనుమతి లేకుండా భవనం పై అంతస్థు నిర్మించి సెల్ టవర్ ఏర్పాటు చేస్తున్నారని వారు ఫిర్యాదు చేశారు. ప్రజలు అనారోగ్యం బారిన పడే అవకాశం ఉందని, దీనిపై తగు చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక కాలనీ నేతలు శ్రీనివాస్, నాగేశ్వరావు, నరసింహా, విష్ణు, రవి పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి : బన్నాల గీత



చిలుకానగర్‌లో మందులు పిచికారి చేయిస్తున్న కార్పొరేటర్ బన్నాల గీత తదితరులు

**ఉప్పల్, సెప్టెంబరు 19 ప్రభాతవార్త :** పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని చిలుకానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీత పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం చిలుకానగర్ డివిజన్ పరిధిలోని సాయిరాంకాలనీ, ధర్మపురికాలనీ తదితర ప్రాంతాల్లో జిహెచ్ఎంసి ఎంటమాలజీ డిపార్ట్మెంట్ సిబ్బందితో కలిసి రసాయన మందులు పిచికారి చేయించారు. ఈ సందర్భగా జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ వర్షాకాలంలో నీటి నిల్వలను ఉండే ప్రాంతాలను గుర్తించాలని, దోమల నివారణ కోసం రసాయనాలను పిచికారి చేయాలని సూచించారు. పరిసర ప్రాంతాలలో పరిశుభ్రంగా ఉంచుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. డెంగ్యూ జ్వరాలు వస్తున్న విషయాన్ని దృష్టిలో పెట్టుకొని నీటి నిల్వలు ఉన్న ప్రాంతాలలో గుర్తించి రసాయనాల పిచికారీ కచ్చితంగా క్రమం తప్పకుండా చేపట్టాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఏఈ నరేష్‌రెడ్డి, సూపర్‌వైజర్ అజయ్ పలువురు ఎంటమాలజీ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజల రక్షణ కొరకే బహుజనుల బతుకమ్మ:విమలక్క



విమలక్కకు చీర పెడుతున్న ఉప్పల స్వప్నశ్రీనివాస్ గుప్తా

**ఎల్.బి.నగర్, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త:** పేద ప్రజల రక్షణ కోసమే బహుజనుల బతుకమ్మ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు అరుణోదయ కళాకారిణి, ప్రజా ఉద్యమాల పోరాట వనిత విమలక్క పేర్కొన్నారు. నాగోల్ లోని టిపిసిసి ప్రధాన కార్యదర్శి అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్త నివాసానికి గురువారం విమలక్క వచ్చి బహుజన బతుకమ్మ సంబరాలకు రావాలని ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా తన నివాసానికి వచ్చిన విమలక్కకి ఉప్పల స్వప్నశ్రీనివాస్ గుప్త చీరను ప్రధానం చేసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా విమలక్క మాట్లాడుతూ.. ప్రకృతి విధ్వంసమంటే ప్రజలపై యుద్ధమేనంటూ శాంతి, స్వావలంబనను చాటుదామన్నారు. ప్రకృతి రక్షణే ప్రజల రక్షణగాబహుజన బతుకమ్మనుఈ నెల 20 నుండి అక్టోబర్ 3వ తేదీ వరకు ఊరూరా వాడవాడలా ఉద్యమంగా జరుపుకుందామని ఆమె పిలుపునిచ్చారు. ఉప్పల శ్రీనివాస్ గుప్త మాట్లాడుతూతెలంగాణ సంస్కృతిని కాపాడుతున్న విమలక్కకు అభినందనలు తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు ముందు ముందు చేపట్టాలని ఆయన అన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుంటాం



అందెల శ్రీరాములు యాదవ్‌కు కృతజ్ఞతలు తెలుపుతున్న సుల్తాన్‌పూర్ మహిళలు

**సరూర్‌నగర్, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త:** మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండలం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని సుల్తాన్‌పూర్ గ్రామానికి దాదాపు ఆరు సంవత్సరాల తర్వాత ఆర్టీసి బస్సు సర్వీసు పునరుద్ధరణ చేయించడం సంతృప్తినిచ్చిందనీ నియోజకవర్గ బిజెపి ఇంఛార్జి, పార్టీ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే అందెల శ్రీరాములు యాదవ్ అన్నారు. గ్రామస్తుల ఆహ్వానం మేరకు ఆయన శుక్రవారం సుల్తాన్‌పూర్‌కు వచ్చి బస్సు సర్వీసును జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయనను స్థానికులు ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ యెల్మేటి దేవేందర్‌రెడ్డి, కార్పొరేషన్ బిజెపి అధ్యక్షుడు రాళ్ళగూడెం రామకృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి రావుల మల్లేష్, పార్టీ సీనియర్ నాయకులు పోరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, నవారు మల్లారెడ్డి, కొంతం సంపత్‌రెడ్డి, మద్ది రాజశేఖర్‌రెడ్డి, వరికుప్పల వెంకటేష్, మోతీలాల్ నాయక్, క్యారగారి అరవిందలతో పాటు పలువురు పాల్గొన్నారు.

## భానునగర్‌లో ఓపెన్ జిమ్ ప్రారంభం



ఓపెన్ జిమ్‌ను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ శ్వేత మధుకర్‌రెడ్డి

**సైదాబాద్, సెప్టెంబరు 19 ప్రభాతవార్త:** ఐఎస్ సదన్ డివిజన్ భానునగర్ కాలనీ పార్కులో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్‌ను కార్పొరేటర్ జంగం శ్వేత మధుకర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్వేత మాట్లాడుతూ ఓపెన్ జిమ్‌ను స్థానికులందరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు విద్యాసాగర్‌రెడ్డి, వేణుమాధవ్‌రెడ్డి, నర్సింహారెడ్డి, రవీందర్‌రెడ్డి, నరేష్ నాయక్, జగత్‌రెడ్డి, సుధీర్‌రెడ్డి పాల్గొన్నారు.